SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARARAO

విజయవాడ శుక్రవారం 27-2-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 56 సంచిక 322 6 పుటలు 12 పైసలు

303457

రవీంద్ర గొలుకవంగలు

మూడు, నాలుగు నెలలలో బంజర్ల పంపిణీ పూర్తి

హైదరాబాద్‌లో రైతు కూలి ప్రదర్శనలో ముఖ్యమంత్రి పరోక్షం

ఉగాది లోగానే పూర్తిచేయాలన్న లక్ష్యానికి విఘ్నం: అక్రమ ఆక్రమణల తొలగింపు చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 26:

"రాబోయే ఉగాదిలోగానే పేదలకు బంజరుభూముల పంపకం కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అయితే తొందరగా ఈ కార్యక్రమం అమలు జరపడంలో కొందరు అనర్హులు కూడా భూములు సాధించుకొన్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు రావడంతో వాటిని పరిశీలించి అట్టి భూములను తిరిగి భూమిలేని పేదలకు పంచి పెట్టవలసిందిగా ప్రభుత్వం ఆదేశించింది" అని ఈ రోజు ముఖ్యమంత్రి హార్డ్‌కోర్ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన నిర్వహించబడిన బ్రహ్మాండమయిన ప్రదర్శన సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి స్పష్టంచేశారు.

హార్డ్‌కోర్ కమ్యూనిస్టు ప్రదర్శనలో ముఖ్యమంత్రి పాల్గొనడం ఇదే మొదటిసారి అని భావిస్తున్నారు. కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీల సంయుక్త ఆధ్వర్యాన జరిగిందైన ప్రదర్శనం ప్రభుత్వ వ్యతిరేకం ఎదురుట నిర్వహించబడింది.

ఆంధ్రప్రదేశ్ వర్ధిల్లాలి, విశాలాంధ్ర ప్రజా రాజ్యం వర్ధిల్లాలి, దున్నేవానికే భూమి, భూసంస్కరణలలోపాలు జరపాలి-అనర్హులు చేసుకొంటూ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాలనుంచి రైతులు, వ్యవసాయ కార్మికులు సుమారు 25 వేల మంది భారీప్రదర్శనలో పాల్గొన్నారు.

ఈ సభకు శ్రీ బిన్ రెడ్డి రామహారెడ్డి అధ్యక్షత వహించారు. కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, ఉపముఖ్యమంత్రి పుచ్చలపల్లి సుందరయ్య ఒక గంటకు ముఖ్యమంత్రి వచ్చారు. రాష్ట్రపాలన ప్రజల చేతుల్లోకి వెళ్లాలంటే రైతు కూలీ వ్యవస్థను ప్రజలు చేయడమేనని శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య వివరించారు. శ్రీ గుంటూరు భావన్నారాయణ ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం సమర్పించారు. ఇప్పటివరకు పట్టాలు పొందిన గరిష్ట పరిమితి పట్టాలు రద్దుచేసి, కుటుంబానికి రెండు ఎంతలు మాత్రమే వదిలి ఎంతల మాగాణిగాని, ఎంతలు పొడిసేద్యపైన ఇతర భూమినికాని గరిష్ట పరిమితిగా నిర్ణయించాలని, నిజమైన కమ్యూనిస్టులందరికీ రక్షణ కల్పించాలని, ఏ పరిస్థితులలోనూ, కమ్యూనిస్టులు గాల్వన్ వంతుకు పిలిచి ఉండరాదు, గురు లాయకీ అంటూ బంజరు భూమి పంపిణీ ఎత్తివేయమే వ్యవసాయ కార్మికులకు పేద రైతులకు పంచిపెట్టాలని ఈ సమావేశంలో కోరారు.

ముఖ్యమంత్రి వేదిక మీదకు వచ్చినప్పుడు శ్రీ సుందరయ్య ప్రసంగిస్తూ, మన పోరాటం స్వీకరించడానికి ముఖ్యమంత్రి ఇక్కడకు వచ్చారని కానీ మేము వారిని గౌరవించడం లేదని కమ్యూనిస్టులకు ఏమీ సంబంధం లేదని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి ప్రారంభంలో ఇంతమంది రైతులు, వ్యవసాయ కార్మికులు గ్రామ గ్రామములనుండి ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ఇక్కడకు వచ్చినప్పుడు వారు చెప్పినది వినడానికి తాము ఇక్కడకు వచ్చామని, పూర్తి దండులు పడ్డతామని రాలేదని అన్నారు.

ఇక్కడకు వచ్చిన రైతులను, కార్మికులను ఆయన అభినందించారు. ప్రదర్శనను విజయవంతం కార్యకర్తలను కూడా ఆయన అభినందించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో, దేశం ఇప్పుడు సంక్షోభస్థితిలో ఉన్నదని, పేదలకు బంజరు భూములు పంపిణీ యే కాదు ఇంకా అనేక సౌకర్యాలు కలుగజేయవలసి ఉన్నదని అన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటికి 17 లక్షల ఎకరాలకు పైగా బంజరు భూమి పేదలకు పంచిపెట్టడం జరిగిందని, ఇంకా నాల్గయిదు లక్షల ఎకరాలను పంచవలసి ఉన్నదని ఆయన తెలిపారు. మూడు నాలుగు మాసాల కాలంలోనే ఈ కార్యక్రమం పూర్తి కావచ్చునని ఆశిస్తున్నారు. అర్హులేని కొందరు దురుద్దేశ్యంగా భూమిని ఆక్రమించుకొన్నట్లు తమకు సిద్ధాదులు అందాయని, వాటిని పరిశీలించి, నిజంగా అనర్హులు ఆక్రమించుకొంటే వారిని తొలగించి, పేదలకు ఆ భూమిని పంచి పెట్టవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

తెలంగాణా ప్రాంతంలో ఇప్పుడు ఉన్న కవులుదారి చట్టాన్ని ఆంధ్రప్రాంతానికి కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అని, అందుకు ఈ శాసనసభ సమావేశంలోనే ఒక బిల్లు కూడా ప్రవేశపెట్టాలని అభిప్రాయపడుతోందని ముఖ్యమంత్రి ప్రకటించారు. వచ్చే నాలుగు సంవత్సరాలలో గిరిజనుల అభివృద్ధికి పదికోట్ల రూపాయలు కేటాయించబడిందని, వారిపై కోర్టులో కేసులు పెట్టకూడదని, వారికిచ్చిన అప్పులు కందుల అప్పుగాఇచ్చిన లాభం మాత్రమేకాక వడ్డీకి వడ్డీ వసూలుచేయకూడదని కూడా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని శ్రీ బ్రహ్మానంద రెడ్డి తెలియజేశారు.

పోలీసుల సహాయంతోనే పరిస్థితులను మెరుగుపరచగలం అని ప్రభుత్వం ఏనాడూ భావించలేదని, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలందరూ సమైక్యంగా కృషిచేసి అభివృద్ధిని సాధించవలసి ఉన్నదని అందుకు మీరందరూ కృషి చేస్తున్నందుకు విప్లవాలను అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీయుతులు పి. సుందరయ్య, ఎ.కె. గోపాలన్‌కూడా ఈ సభలో ప్రసంగించారు. ప్రదర్శనలు, సభ అంతా ప్రశాంతంగా నిర్వహించబడినాయి.

రాజధానిలో విద్యార్థుల గైరుహాజరు

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లి కార్జున్‌కు విన్న అలెర్జీ చేసినందుకు నిరసనగా, జంటనగరాలలోని అనేక విద్యా సంస్థలలో విద్యార్థులు తరగతులకు నేడు గైరు హాజరయినారు.

క్యాంపస్‌గోతి కళాశాలలో హాజరైన వారి సంఖ్యచాలాస్వల్పంగానుండని ఉస్మానియా యూనివర్సిటీ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఆర్ట్స్ కాలేజి ఎదుట ఒక ఆర్. టి. సి. బస్సును విద్యార్థులు నెట్టి పడదోయడంతో పోలీసులు ఆ వెంటనే నగరం ఉస్మానియా యూనివర్సిటీలోనే బస్సులన్నీ తనిఖీ చేయవలసి వచ్చింది.

నగరంలోని కొన్ని ఇతర ప్రాంతాలలో కూడా, ఆర్.టి.సి. బస్సులపై రాళ్లు రువ్విన సంఘటనలు తెలియవచ్చినవి. ఈ పూర్వాలలో బస్సు సర్వీసులను నిలిపివేశారు. రాళ్లు రువ్విన సంఘటనలలో ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, మరొక వ్యక్తి గాయపడ్డారు. గత సోమవారంనుంచీ తెలంగాణా ఆందోళన పునరారంభం అయింది మొదలు వరుసగా నేడు వాల్గవ రోజుగా విద్యార్థులు తరగతులు మానివేశారు.

మల్లికార్జున్ విడుదల

సికింద్రాబాద్‌లో తెలంగాణా మృతవీరుల స్మారక విగ్రహాలకు డిప్యూటీ మేయర్ శ్రీ ఎం. రామచంద్రయ్య శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన సంఘటనలో పోలీసులచే అరెస్టు చేయబడిన విద్యార్థి నాయకుడు శ్రీ ఎల్లిశ్వర్జున్‌ను నేడు వ్యక్తిగత హామీ ఇచ్చిన మీదట కోర్టు విడుదల చేయడం జరిగింది.



3వ తరగతి రైలు చార్జీల పెంపుదల విరమణ సమస్య

ముగ్గురు సభ్యుల ప్రకటనపై సభ్యుల తీర్మానాలు

త్వరలో సభాపతి నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 26 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పు వ్యవహారానికి సంబంధించి పరిపాలనా శాఖామంత్రి శ్రీ ఎస్. చెంచురామానాయుడు ప్రకటన గురించి సభ్యులు పంపిన తీర్మానాలన్నీ ముఖ్యమంత్రితోనూ ప్రతిపక్ష నాయకులితోనూ చర్చించి, ఒక నిర్ణయం తీసుకుంటామని సభాపతి శ్రీ బి. ఎ. సుబ్బారెడ్డి ఈ రోజు శాసనసభలో ప్రకటించారు.

ఆటుపంటి తీర్పువచ్చినప్పుడు, తాము ఏమి చేయదల్చుకున్నారో ముఖ్యమంత్రిగాని, మునిసిపల్ పరిపాలనాశాఖామంత్రిగాని సభకు తెలియ జేయడం ప్రజాస్వామిక సంప్రదాయమని, అందువల్ల ఆయన ఏమైనా ప్రకటన చేస్తారా అన్నది తెలుసుకోవగోరు ఉన్నానని శ్రీ గౌతుచెర్లన్న, శ్రీ వి. బి. రాజు అన్నారు.

మంత్రి శ్రీ చెంచురామానాయుడు సమాధానమిస్తూ, కోర్టు తీర్పును తామింకా చూడలేదని, చూచిన తర్వాత అవసరమైనప్పుడు ప్రకటన చేస్తామని అన్నారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటూ, హైకోర్టు తీర్పుసకలు కోసం ప్రయత్నం చేశామని, కోర్టువారి సంప్రదాయం నకలు లుంకా అభించలేదని, ప్రస్తుతం తమవద్ద ఉన్న నకలును సభ ముందు ఉంచమంటే తమకు అభ్యంతరం లేదని తెలియజేశారు.

సభాపతి చర్చకు అంగీకరిస్తే మార్చి రెండవతేదీ నిర్ణయించవచ్చునని ఆయన అన్నారు.

అంతకు ముందు సభాపతి శ్రీ సుబ్బా

మిగతా 8 కాలంలో

సానుభూతితో పరిశీలన: కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ వారికి నందా హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: మూడవ తరగతి రైలు టిక్కెట్ల రుసుముల విషయములో తలపెట్టిన పెంపుదలను ఉపసంహరించాలని, సబర్బన్ ప్రయాణాల రుసుములు సరకు రవాణా రేట్ల విషయంలో పెంపుదల పరిమితిని కొన్నింటి విషయంలో తగ్గించాలన్న కొత్త కాంగ్రెస్ కోరికలను సానుభూతితో పరిశీలించగలమని, రైల్వే మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యనిర్వాహక వర్గం నేటి ఉదయం సమావేశమయి రైల్వే బడ్జెట్‌పై పరిశీలించినపుడు పై కోరికలకు దాదాపు ఏకగ్రీవమైన మద్దతు లభించింది.

రైల్వేల అభివృద్ధికి వనరుల సమీకరణ అవసరమంటూ శ్రీ నందా తమ రైల్వేబడ్జెట్ ప్రతిపాదనలను సమర్థించారు. బడ్జెట్‌లోని ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఆర్థికమైన వాదమేమీ లేదని, అన్ని రకాల రాజకీయ పైన వాదనలు వున్నవని ఆయన వ్యాఖ్యానించినట్లు తెలుస్తున్నది.

పార్టీ కోరికలను తాము "సానుభూతితో పరిశీలిస్తామని దానికి బదులుగా తమ "సమంజసమైన ప్రతిపాదన లన్నింటినీ సభ్యులు పార్లమెంట్‌లో బలపర్చగలరని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

కార్యనిర్వాహక వర్గంలో సామూహికాభిప్రాయం యిలా వుంది.

(1) మూడవ తరగతి రైలు చార్జీల పెంపుదలను విరమించాలి.

(2) స్వల్ప దూరం సబర్బన్ ప్రయాణాల రుసుములు పెంపుదలను బాగా తగ్గించాలి.

(3) ఆహార ధాన్యాలు, పాలు, యితర అత్యవసర వస్తువుల రవాణా రుసుములు పెంపుదలను తగ్గించాలి.

పార్టీ నాయకులు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చర్చలో జోక్యం చేసుకుంటూ, కొన్ని వ్యాఖ్యలు చేశారు. టిక్కెట్లు లేకుండా జరిగే ప్రయాణాలకు వ్యతిరేకంగా మరింత ఫలితమైన చర్యలు గైకొనాలని ప్రిడ్సైడింగ్ ఆఫీసర్ సూచించగా యిది "విలువైన సూచన; అని ప్రధాని అన్నారు. ఈ విషయంలో రైల్వే నిర్వాహకులకు సహాయ పడవలసిన ఆవశ్యకతను ప్రజలను బోధపర్చవలసి వున్నదని ఆమె చెప్పారు. టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్నందుకుగాను రుపుడి విద్యార్థుల పై చర్య గైకొనగా వారు ఒక వ్యాగన్ అంతటిని తగులబెట్టిన సంఘటనను ఆయన ప్రస్తావించారు.

సభ్యులు చెప్పినది విన్న అనంతరం శ్రీ నందా మాట్లాడుతూ, రైల్వేలు ప్రజా సేవకు ఉద్దేశించబడినవని సభ్యులు గుర్తించాలని, రైల్వేలు తమ ఖర్చులు భరించుకోకపోతే సాధారణ రెవిన్యూనుంచి నష్టాలను భరించవలసి వస్తుందని అంటే సమస్యను రైల్వే బడ్జెట్‌నుంచి సాధారణ బడ్జెట్‌కు బదలాయించి నట్టు కాగలదని వివరించారు.

ఉక్కు, ఇంధనం, విద్యుచ్ఛక్తి ధరలు పెరగడం రైల్వేల ఖర్చు పెరగడానికి కొంత కారణమని శ్రీ నందా చెప్పారు.

నాలుగవ ప్రణాళికలో రైల్వేలో వస్తు రవాణా ప్రకారం ఆదనంగా 1800 కోట్ల రూపాయలు సంపాదించాలని ప్రణాళికా సంఘం భావిస్తున్నదని, రుసుములు పెంపుదలద్వారా మరో 125 కోట్ల రూపాయలు సంపాదించవలసివున్నదని శ్రీ నందా వివరించారు. రైల్వేల అభివృద్ధి కార్యక్రమానికి సాధారణ రెవిన్యూనుంచి సుమారు 520 కోట్ల రూపాయలు అభించగలవని ఆయన తెలిపారు.

ఉపరాష్ట్రపతి 74వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస. పాఠకుకు ఇవేళ 74 ఏళ్లు వచ్చినవి.

జన్మదినోత్సవం సందర్భంగా నేటి ఉదయం ఉపరాష్ట్రపతి నివాసానికి వచ్చి అభినందించిన వారిలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వున్నారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తమ శుభాకాంక్షలను ఫోనులో తెలియజేశారు.

ఉపరాష్ట్రపతి వచ్చి కలుసుకున్నవారిలో కేంద్రమంత్రులు, పార్లమెంట్ సభ్యులు వున్నారు.

శాసనసభ కార్యదర్శి

హైదరాబాద్, ఫిబ్రవరి 26: ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యాలయ కార్యదర్శి శ్రీ బి. వి. చౌదరి శనివేల 28 నుంచి రిటైర్ అవుతున్నందున వారిస్థానే అడిషనల్ కార్యదర్శి శ్రీ ఎ. శంకరరెడ్డి నియమితులైనారు.

యు.పి. శాసనసభలో గందరగోళం

గవర్నర్ ప్రసంగిస్తుండగా ప్రతిపక్షాలవాళ్లరి: కొత్త మంత్రివర్గం ఏర్పాటుపట్ల నిరసన

లక్నో, ఫిబ్రవరి 26 :

ఉత్తరప్రదేశ్ శాసనసభల సంయుక్త సమావేశంలో రాష్ట్ర గవర్నర్ డాక్టర్ బి గోపాలరెడ్డి నేడు ప్రసంగించడానికి లేచినప్పుడు కాంగ్రెసు జనసంఘం, ఎస్. ఎస్. పి, స్వతంత్ర పార్టీల సభ్యులు కేకలువేసి సభను గందరగోళపరచారు.

సభలో అల్లరి కొనసాగుతున్నప్పటికీ గవర్నర్ తన వాలుగు పుటల ప్రసంగాన్ని చదవడం పూర్తి చేశారు.

తొలుత గవర్నర్ శ్రీ గోపాలరెడ్డి సభలో ప్రవేశించగానే ఎస్. ఎస్. పి. పక్షం నాయకుడు శ్రీ అనంతరామ్ జైస్వాల్ పైకుచ్చ్ మీద కొత్తమంత్రి వర్గం ప్రమాణస్వీకారానికి వ్యతిరేకంగా నినాదాలు తెలిపారు.

ఆ తర్వాత జనసంఘం నాయకుడు శ్రీ మదోప్రసాద్ త్రిపాఠి కూడా ఆవేశంగా నిరసన తెలిపారు.

అనంతరం కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గిరిధారిలాల్ ప్రసంగించడానికి లేచారు.

ఈ లోపునే గవర్నర్ తన ప్రసంగం చదవడం ప్రారంభించారు. ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు అల్లరి పెడుతూ కేకలు వేయడం ప్రారంభించారు.

కొత్త ముఖ్యమంత్రి శ్రీ నరేన్ సింగ్ సభలోకి రాగానే ప్రతిపక్షసభ్యులు 'సిగ్గు, సిగ్గు' అని కేకలు వేశారు. అప్పుడు సభలో అల్లరి జరుగుతున్నదని ఊహించబడింది.

గవర్నరు డాక్టరు బి. గోపాలరెడ్డి వేదికకు వచ్చినప్పుడు శ్రీ.ఎస్.పి నాయకుడు శ్రీ అనంతరామ్ జైస్వాల్ పైకుచ్చు వేసుకొట్టుకుని గవర్నర్ ప్రసంగాన్ని వినడానికి ప్రతిపక్షం ఎందుకు సిద్ధంగా లేదో కారణాలు చెప్పడం ప్రారంభించారు.

ఫిబ్రవరి 17 వ తేదీన పైనారిటీ ప్రభుత్వంచేత గవర్నరు ప్రమాణస్వీకారం చేయించారని శ్రీ జైస్వాల్ వాదించారు.

ఆనాటివాడ ప్రభుత్వం గద్దె దిగ్గకానికి అనుమతించడంద్వారా అరున్నర ఎకరాల భూమిపై నున్న రద్దుచేసే ఆర్డినెన్సు స్థానంలో చట్టం తీసుకురాబడకుండా గవర్నరు నిరోధించారని ఆయన ఆరోపించారు.

ఈ విధంగా గవర్నరు అంగీకృతమైన ప్రజాస్వామ్య సంప్రదాయాలనుంచి గవర్నరు భగ్నంచేశారని, రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని శ్రీ జైస్వాల్ అన్నారు.

జంటనగరాలలో బస్సులపై రాళ్ళు

కొన్ని స్కూళ్ళు మూసివేత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : జంటనగరాలలో నేడు తెలంగాణా ఆందోళనకారులు అక్కడక్కడ రాళ్లు రువ్విన సంఘటనలు, కొన్ని స్కూళ్ళు మూసివేయడం జరిగినట్టు తెలియవచ్చింది.

హిమాయత్ నగర్‌లోని పెట్రోలు బంకు సమీపాన ఒక ఆర్. టి. సి. బస్సుపై రాళ్లు రువ్వడం జరిగింది. సరిగ్గా నాంపల్లి హైదరాబాద్ వస్తున్న బస్సుపై గోల్కొండ చౌరస్తావద్ద రాళ్లురువ్వబడ్డాయి. విక్టరీ క్రీడా మైదానం, సిద్ధియంబర్ బజార్, ఏజామ్ కళాశాల, అగర్వాల్ హైస్కూలువద్ద, సికింద్రాబాద్‌లో ఒకపోలీసువ్యాన్‌పైన రాళ్లు రువ్వడం జరిగింది.

ఉదయం 10.30 గంటలకు మహబూబ్‌కళాశాలవద్ద విద్యార్థులు నినాదాలు చేయడం ప్రారంభిస్తారు గాని, విద్యార్థులను చెదరగొట్టడం జరిగింది.

4 కాలం తరువాయి

రెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ఈ విషయంపై చర్చకు 'షుమారు మిదిమంది సభ్యులు తీర్మానాలు అందజేశారని, తెలియజేశారు అందరూ ఆ మంత్రిపై అవిశ్వాసం ప్రకటించినట్లు ఉన్నారని ఆయన చెప్పారు.

ఆటుపంటి అవిశ్వాస తీర్మానాన్ని చర్చించడానికి శాసన సభా సమావేశం ఏర్పాటుకు అవకాశం లేదని తమ అభిప్రాయం అయినా ఈ విషయం జాగ్రత్తగా పరిశీలించి బదులుచుండని ఆయన స్పష్టం చేశారు.

ఏ రాష్ట్ర శాసనసభ ఎప్పుడు సమావేశం అవుతుంటి చర్చించబడిందేమో తమకు తెలియజేస్తే దాన్ని పరిశీలిస్తామని సభాపతి తెలియజేశారు.

81వ సెక్షన్ (9)వ నిబంధన ప్రకారం ఇక్కడ చర్చించవచ్చునని శ్రీ బి. రాజు పిట్టి సూచించారు. అది వర్తించదని సభాపతి తోసిపుచ్చారు.

తమిళనాడు అమ్మకం పన్ను రేట్లలో పెక్కు మార్పులు

రు. కోట్లు అదనపు పన్నులు విధింపు

మద్రాసు, ఫిబ్రవరి 26 : తమిళనాడు ఆర్థికమంత్రి శ్రీ కె.వి. మదియలగన్ నేడు రాష్ట్ర శాసనసభలో 1970–71 సంవత్సరం బడ్జెట్‌ను సమర్పిస్తూ ఆరుకోట్ల రూపాయల మేరకు అదనపు పన్నులను ప్రతిపాదించారు.

1967లో డి.ఎం.కె. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదనపు పన్నులు ప్రతిపాదించడం ఇదే ప్రథమం.

బడ్జెట్‌లో ఆదాయం 288.04 కోట్లు, రెవిన్యూ ఖాతాలో ఖర్చు 296.98 కోట్ల రూపాయలు, రెవిన్యూ ఖాతాలో లోటు 8.94 కోట్ల రూపాయలు ఉంటుందని తెలుపబడింది.

కేంద్రం తన సహాయం విషయంలో వాస్తవిక దృక్పథాన్ని అవలంబించి, 1970–71 లో కనీసం 45 కోట్ల రూపాయలు మంజూరు చేయగలదని తాను ఆశిస్తున్నానని, కనీసం 7 కోట్ల రూపాయల మేరకు సహాయం అందజేసేందుకు రాష్ట్రం చెల్లించవలసిన ఋణాల వసూలు వాయిదాకు అంగీకరించగలదని భావిస్తున్నానని శ్రీ మదియలగన్ అన్నారు.

అంతకుముందటి అన్ని భాగాలను పరిశీలన కోసం తీసుకున్న మీదట 1970–71 బడ్జెట్‌లో మొత్తంమీద ఆరుకోట్ల రూపాయల లోటుఉంటుందని, అదనపు వనరుల సమీకరణ ద్వారా ఈ వ్యత్యాసాన్ని భర్తీ చేయడానికి కృషి జరుగవలసి ఉందని మంత్రి అన్నారు.

అదనపు పన్నులు ప్రతిపాదనలు ఇవి

(మిగతా 2వ పేజీలో)

గరిష్ఠ భూపరిమితి తమిళనాడులో తగింపు

మద్రాసు, ఫిబ్రవరి 26: తమిళనాడులో భూపరులకు గరిష్ట పరిమితిని 30 స్టాండర్డు ఎకరాలనుంచి 15 స్టాండర్డు ఎకరాలకు తగ్గిస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ కె. మదియళగన్ వేడి విషయాన్ని బడ్జెట్టు ప్రతిపాదనలలో వెల్లడిస్తూ ఇందుకు అనువుగా 1961 నాటి తమిళనాడు భూగరిష్ఠ పరిమితుల చట్టాన్ని ప్రభుత్వం సవరించగలదని ప్రకటించారు.

విద్యుత్ వాడకం బిల్లులు జారీలో తిరిగి పాత పద్ధతి

— అసెంబ్లీలో మంత్రి వెలడి

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26: విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు నేడు శాసన సభలో శ్రీ కె. నిజాముద్దీన్ ప్రశ్నకు జవాబు చెబుతూ విద్యుచ్ఛక్తి బిల్లులను మీటర్ రీడర్ల ద్వారా ఇచ్చే పాత పద్ధతిని తిరిగి పెట్టడానికి రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి నిర్ణయించినదని, ఈ విషయంలో ఉత్తర్వులుకూడా జారీచేయడం జరిగిందని అన్నారు.

విజయవాడలో ఇప్పటికీ పోస్టు ద్వారానే విద్యుచ్ఛక్తి బిల్లులు ఇచ్చే పద్ధతి అమలులో ఉన్నదా డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు తెలిపారు.

బసూనా విద్యుచ్ఛక్తిమండలి జారీ చేసిన ఉత్తర్వులు విజయవాడకు చేరలేదేమోనని మంత్రి అన్నారు

లోక్ సభలో కమ్యూనిస్టు, జనసంఘం సభ్యుల వాగ్యుద్ధం: 'జిందాబాద్' 'మురదాబాద్' నినాదాలు

సభ చరిత్రలో అపూర్వ సంఘటన: విదేశీ సమాచార కేంద్రాల మూసివేతకు కేంద్రం నిర్ణయంపై గందరగోళం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :

విదేశీ రాయబార కార్యాలయాలు దేశంలోని వివిధ ప్రాంతాలలో అనధికారికంగా నెలకొల్పిన సమాచార, సాంస్కృతిక కేంద్రాలను మూసివేయాలని విదేశాంగ మంత్రిత్వశాఖ తీసుకున్న నిర్ణయంపై చర్చ జరిగినప్పుడు నేడు లోక్‌సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది

ఈ గందరగోళం దాదాపు 50 నిముషాల పాటు కొనసాగింది. సభ్యులు ఆగ్రహావేశాలు ప్రదర్శించారు ఒకరి నొకరు అవహేళన చేసుకున్నారు.

లోక్‌సభ చరిత్రలో నినాదాలు వినబడటం ఇదే ప్రథమం కమ్యూనిస్టు సభ్యులు 'జిందాబాద్ అని జనసంఘం, స్వతంత్రపార్టీ సభ్యులు 'మురదాబాద్ అని ఉచ్చైస్వరంలో నినాదాలు చేశారు.

సభ్యులు ప్రశాంతంగా వుండాలని సభాపతి శ్రీ జి. ఎస్. ధిలాన్ చేసిన విజ్ఞప్తిని సభ్యులు అనేకసార్లు ధిక్కరించారు. సభ్యులు నిండు పూర్వకంగా ఒకరిపై ఒకరు విసురుకున్న మాటలను సభాపతి రికార్డునుంచి తొలగించారు.

శ్రీ పిలుమోడి, శ్రీ సురేంద్రకుమార్ బర్మరియా (స్వతంత్ర), శ్రీ ఆర్. ఎస్. శాస్త్రి (కాంగ్రెస్), శ్రీ సమర్‌గుహ (పి. ఎస్. పి), శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా (జనసంఘం)లు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై సభలో చర్చ జరుగుతున్నది.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (సి. పి. ఐ), ఆనంద నంబియార్ (మార్క్సిస్టు)లు కలసి ఒక్కసారి, పెక్కుమంది జనసంఘం, స్వతంత్ర సభ్యులు కలిసి మరొకసారి చేరి ఎద్దరం ఆగ్రహపూరితంగా సవాళ్ళు విసరుకున్నారు.

భారత్—సోవియట్ సాంస్కృతిక సంఘం నేతలు గూడచారులకు రిక్రూటింగ్ కేంద్రంగా వున్నదని శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా (జనసంఘం) సమర్థించగానే సభలో పెద్దపెట్టున అల్లరి చెలరేగింది. ఈ దశలో ఉభయ కాంగ్రెసు సభ్యులవారు మెడలుసుండా కూర్చున్నారు

ప్రభుత్వ వైఖరిని శ్రీ పిలుమోడి (స్వతంత్ర) సమర్థించగా ప్రభుత్వ వైఖరిని శ్రీ కన్వర్‌లాల్‌గుప్తా (జనసంఘం) సమర్థించారు.

సభలో సద్దుమణిగిన తర్వాత, విదేశీ సమాచార, సాంస్కృతిక కేంద్రాల పనితీరుపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించినదా అని విదేశాంగ మంత్రిని శ్రీ గుప్తా ప్రశ్నించారు.

శ్రీ దినేష్‌సింగ్ సమాధానమిస్తూ, దర్యాప్తు జరుపబడిందని ప్రభుత్వానికి అందజేయబడిన వివేదిక అనుకూల్యంగా లేదని చెప్పారు.

ఆ వివేదికను బయట పెట్టాలని సభ్యులు పట్టుపట్టారు. కాని దేశప్రయోజనాల దృష్ట్యా దాన్ని వెల్లడించడం సాధ్యం కాదని మంత్రి చెప్పారు. అప్పుడు సభలో మరొక సారి గందరగోళంలో వాదోపవాదాలు చెలరేగాయి. దర్యాప్తు నివేదికను సభలో ప్రకటించనందిగా తాను మంత్రిని నిందించ లేనని సభాపతి చెప్పారు.

కాని నివేదికను ఎందుకు బయటపెట్టలేదో తన కార్యాలయానికి వచ్చి వివేదికను చదవాలని శ్రీ దినేష్‌సింగ్‌ను సభాపతి కోరారు.

విదేశాంగశాఖ తీసుకున్న నిర్ణయం పట్ల శ్రీ సమర్ గుహ (పి. ఎస్. పి.)హర్షం తెలుపుతూ, అమెరికా, రష్యాలకు చెందిన సమాచార కేంద్రాలు కొన్ని రకాల నిధానాలను విక్రయించడానికి, తన తాబేదారులను, భారత వ్యతిరేకమైన ప్రచారాలను ప్రోత్సహించడానికి వినియోగపడుతున్నవని నిమర్శించారు.

ఆంధ్రరాష్ట్రంలోను, బెల్లూరు, మద్రాసు నగరములలో నడుపబడింది రాక!



పి. లక్ష్మీ రమణయ్య & కంపెనీ వారి దుగ్ధాదత్తశర్మ వైద్య శాస్త్రపుని సంప్రదించండి

హైదరాబాదు: 1మార్చి (మ. 4—00 నుండి సా. 7) 2 మార్చి (ఉ. 7—30 నుండి సా. 1 వరకు మరియు సా. 4 నుండి 7 వరకు) తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, (ఫోన్ : 35591)

తెనాలి: 3మార్చి (ఉ. 11 నుండి సా. 5 వరకు) రత్నం లాడ్జింగ్, గాంధిచౌక్ దగ్గర, ఫోన్ : 286.

మచిలీపట్నం: 4 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) ఇంద్రభవన్ హోటల్, ఫోన్ : 16.

ఏలూరు: 5 మార్చి (ఉ. 7—30నుండిసా.5 వరకు) వసంత్‌మహల్‌లాడ్జి, ఫోన్ : 90—ఏ

కాకినాడ: 6 మార్చి (ఉ.7—30నుండిసా 5వరకు) ఉడిపి రెస్టారెంట్ స్ట్రీట్, ఫోన్: 368.

విశాఖపట్నం: 7మార్చి (ఉ.7—30నుండి సా. 1 వరకు సా. 4 నుండి 7) హోటల్ పూజీ, దాదా గార్డెన్స్, ఫోన్ : 2493.

రాజమండ్రి: 8 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) శాంతివిహార్, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, ఫోన్ : 267.

భీమవరం: 9మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) శంకర్ కేఫ్, తాలూకా ఆఫీసురోడ్, ఫోన్ : 418.

విజయవాడ: 10 మార్చి (ఉ. 7—30 నుండి సా. 1 వరకు మరియు సా. 4—00 నుండి రా. 7—00 వరకు) వెల్‌కం హోటల్, కృష్ణాతిలర్డింగ్, గాంధీనగర్, ఫోన్ : 3280

గుంటూరు: 11 మార్చి (ఉ.7—30నుండి సా. 5 వరకు) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్, ఫోన్ : 181.

ఒంగోలు: 12 మార్చి (ఉ. 7—30 నుండి సా. 5 వరకు) హోటల్ అభిలాష్, జి. టి. రోడ్, ఫోన్ : 171.

నెల్లూరు: 13మార్చి (ఉ. 7—30నుండి సా. 5) శ్రీ కోమలాలడ్జి, కనకా బ్యాంకింగ్ కార్పొరేషన్ బిల్డింగ్ ఎదురుగా ఫోన్: 374.

తిరుపతి: 14 మార్చి (ఉ 7—30 నుండి సా. 5 వరకు) బాలాజీ లాడ్జి ఫోన్ : 304

కడప: 15 మార్చి (ఉ 7—30 నుండి సాయంత్రము) కైలాస్ విలాస్, పోస్టాఫీస్ రోడ్.

కర్నూలు: 16 మార్చి (ఉ 7—30 నుండి 5వరకు) ఆర్‌లాడ్జ్‌హోటల్ ఫోన్: 240

అనంతపూరు: 17 మార్చి (ఉ 7—30 నుండి సా 5వరకు) బృందావన్ లాడ్జి కమలా నగర్, ఫోన్ : 343

మదనపల్లి 18 మార్చి (ఉ 7—30నుండి సా. 5 వరకు) జ్యోతిలాడ్జి ఎ టి ఎం రోడ్, ఫోన్ : 80

తిరూరు: 19 మార్చి (ఉ 7—30 నుండి సా. 5 వరకు) మునిస్ మాన్‌షన్స్, గాంధి రోడ్ ఫోన్ : 1103

మద్రాసు, 20, 21 మార్చి (ఉ 7—30 నుండి సా. 1 వరకు సా 4 నుండి 7 వరకు) కృష్ణ హోటల్, ఎడ్వర్డ్ ఎలియట్స్ లాడ్జ్ ఫోన్ 83111

కవిరాజుతో తమిళనాడు కేరళ, గోవా రాష్ట్రాలలో కూడ మకాం వారి పర్యటన కార్యక్రమాలను పత్రికలు చూడవలెను.

ప్రయాణమునకు కనీసపు ఆలస్యం కాకుండుటకు యాత్రానే ప్రయాణం చేస్తారు కుంటి వారి ప్రశస్తమైన సలహాలు పొందండి

* నరములు దవుర్బల్యము * మేధస్సు * జీర్ణశయ బ్యాధులు * మతి భ్రమ *మూర్ఛ *అతిమూత్రము *శ్వేత కుష్టు *భగందరము *ఉబ్బసము *మూలక బ్యాధి *అంటివ్యాధులు వగైరాలకు

KALPA PHARMACY, Navaratna Chowk Jullundur city KP Np 12

రిజిస్ట్రేషన్

ట్రేడ్‌మార్కులకు, పేటెంట్లకు, డిజైనులకు, కథల కాపీరైట్‌నకై ఆల్ ఇండియా గవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకు మాతో సంప్రదించండి. గవర్నమెంట్ రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్స్ ఏజెంటు, L. R. Swami, Toynampet, Madras — 18, ఫోన్ : 443629.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయితీరాజ్ డిపార్టుమెంట్, సూపరింటెండింగ్ ఇంజనీరింగ్ కార్యాలయము

పంచాయితీరాజ్, ఏలూరు.

చిల్ టెండరు నోటీసు

నెం. 28/69—70 తేది21—2—70

ఈ దిగువ సూచించిన పనులకు నిర్ణీత ఫారములో రిజిస్టరు కాంట్రాక్టర్లుల సీలు వేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, పంచాయితీరాజ్, ఏలూరు—2 వారికి 4—3—70 వ తేదీ సాయంత్రము 3—00 గంటలవరకు తీసికొనబడును. సదరు టెండరు పత్రములు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జిల్లాపరిషత్, ఏలూరు—2 వారి కార్యాలయములో ఆఫీసు పనిచేయు వేళలందు తేది 23—2—70 నుండి 3—3—70 వరకు విక్రయించబడును. తదితర వివరములు పై ఆఫీసులు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

పనిపేరు: వేదంగిపాలెం నుండి చింతవారు (వయా) జిన్నూరుపాలెం, మరియు వడ్లవాని పాలెం రోడ్డు చేయుటకు.

టెండరు పత్రముల ఖరీదు : రు. 10/—

సేల్సుటాక్సు : రు. 0—45

ఇ.ఎం.డి. ధరావతుసొమ్ము: రు. 3.750/అ

పనిపూర్తిచేయవలసిన కాలం : 6 నెలలు.

కాంట్రాక్టు విధము : ఎల్. ఎస్.

రిమార్కులు: టెండరుఫారముల ఖరీదు, సేల్సు టాక్సులు విడివిడి చలానాలు జతపరచవలెను.

(సం) వి వి ఆర్. శేంకర్,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
పంచాయితీరాజ్, ఏలూరు. ది. 21ఉ3—70

అటవీశాఖ ఉద్యోగిపై దాడి

ఖమ్మంజిల్లాలో సంఘటన

ఖమ్మంమెట్టు, ఫిబ్రవరి 26 : రాష్ట్ర బోయినగూడెం సమీపంలోని కాకేపల్లి ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న అటవీశాఖ ఉద్యోగి శ్రీ సత్యనారాయణరాజు పై దాడి తీవ్రంగా కలచి రవాణాచేసే కొందరుమంది వ్యక్తులు గొడ్డళ్లతో దాడి చేశారు.

ప్రమాదకర పరిస్థితిలో ఉన్న శ్రీ సత్యనారాయణరాజును ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

మిషనరీ

ఇంటి వాడుకకూ మరియు వ్యవసాయపు పనులకు శ్రేష్ఠమైన మూవర్ సంపులకు స్టాక్కులు కావలెను. వివరములకు వ్రాయండి. G. M. E. C 1/17. Linghuchetty street, Madras—1.

వాయిదాలరూపేణ

STANDARD

వాయిదాలరూపేణ్నిస్తారు
ఇబాండ్ ఆథరైజ్డ్ డీలర్స్
ఇంపోర్టెడ్ స్టాక్స్ ధరలు 165
వెలసరుసు/- ఘనము
వాయిదాలరూపేణ్నిస్తాంతములకు సంప్రదించగలము

AMBA AGENCIES(5) MODEL TOWN, DELHI-9

లాటరీ టిక్కెట్లు

తమిళనాడు లాటరీ టిక్కెట్లు 6 సీరియల్ (25—3—70) మరియు పైసూరు 6 సీరియల్ (ఉగాది ప్రత్యేక బహుమతి 5 లక్షలు) (5—4—70) పై రెండు రాష్ట్రముల 12 టిక్కెట్లుకు వేరి, 13—50 పంపినవారికి రిజిస్టరు ద్వారా పంపబడును. 10 రాష్ట్రముల టిక్కెట్లకు రాష్ట్రమునకు ఒక టిక్కెట్టు వంతున 15 టిక్కెట్లకు 16—75 పంపినవారికి రిజిస్టరు ద్వారా పంపబడును. ఒక్క టిక్కెట్టుకు 1.30 పంపిన వారికి సాధారణ తపాలా పంపబడును, మీ ఆర్డర్లను పరిశీలించుకొనండి. సర్కారు అధికారి పూర్వపు పైన ఏజెంటు : ఆర్. లక్ష్మి. 19/161 ఎస్. ఎపి. సాహెబు వీధి, కడప.

పాకిస్తాన్‌కు ఆయుధ సప్లయి వల్ల భారత్‌కు ముప్పు

అమెరికా, రష్యాలకు ఈ విషయం నొక్కి చెప్పినట్టు రాజ్యసభలో స్వరణ్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :

ఆయుధాల సప్లయి ద్వారా పాకిస్తాన్ సైనికశక్తిని పెంపొందించడం భారత్ భద్రతకు ప్రమాదకరంగా పరిణమించినదని అమెరికా, రష్యాలకు భారత్ నొక్కి చెప్పినదని రక్షణ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు రాజ్యసభలో తెలిపారు.

అమెరికా, సోవియట్ యూనియన్‌లు పాకిస్తాన్‌కు చేస్తున్న ఆయుధ సహాయంపై ప్రశ్నలకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, సైనిక ఒత్తిడుల ద్వారా భారత్‌ను లొంగదీయవచ్చునని పాకిస్తాన్ ఇంకా భావిస్తున్న పక్షంలో, మనం తగిన సమాధానం ఇవ్వగలమని, ఇందుకు రాజకీయంగాను, సైనికంగాను మనం సిద్ధంగా ఉన్నామని అన్నారు.

భారత నిరసనలపై రష్యా, అమెరికాల నుంచి వచ్చిన సమాధానమేమిటని సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ స్వరణ్‌సింగ్ బదులు చెబుతూ ఈ సమస్యకు వచ్చే సమాధానాలలో ఎవరూ సంతృప్తిపడజాలరన్నారు. పాకిస్తాన్‌కు ఆయుధాల సప్లయి వల్ల భారత్ భద్రతకు ప్రమాదం ఏర్పడటం మాత్రమేకాక, భారత్‌లో మామూలు సంబంధాలు నెలకొల్పుకొనే విషయంలో పాకిస్తాన్ మరింత మొండి వైఖరిని అవలంబిస్తున్నదని అన్నారు.

పాకిస్తాన్‌కుకూడా రష్యనుంచి మిగ్‌విమానాలేవైన సప్లయి అయినదా అన్న విషయంపై ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం లేదని రక్షణమంత్రి చెప్పారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి చేయడంలో అమెరికా, రష్యాల ఉద్దేశం ఏమిటని శ్రీ చిత్తబసు ప్రశ్నించగా సహాయం అందజేస్తున్న దేశాలు, వాటిని స్వీకరిస్తున్న దేశాలకు ఉండే ఉద్దేశం తమ జాతీయ శ్రేయస్సేనని మంత్రి అన్నారు.

ఆయుధాల సప్లయి వల్ల ఆసియా ప్రాంతంలో బలాబలాల పరిస్థితి తారుమారు కాకుండా భారత్ కృషి చేస్తుందా? అని శ్రీ ఎం.కె. మహేతా ప్రశ్నించగా, ఈ విధమైన ఆలోచన చేసేది కొన్ని సభ్యులు దేశాలని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

"ఆయుధ సహాయం కోరకుండా ఉండడం మన విధానం. పాకిస్తాన్ వైఖరికి మన వైఖరికి పూర్తిగా లేదా ఉన్నది. మన అవసరాల కోసం లభ్యమైన వర్గాలనుంచి కొనుగోలు చేసుకొనడానికి మనకు ఎలాంటి ఆటంకంలేదు. మన రక్షణావసరాలేమిటో మనకు తెలుసు. కాని ఎక్కువ భాగం పరికరాలు మనం తయారు చేసుకునేందుకు కృషి చేయడం జరుగుతుంది అని మంత్రి చెప్పారు.

ఆఫ్రికా, పశ్చిమ ఆసియా, తూర్పుఆసియాలలో దేశాలకు ఆయుధాల సప్లయి చేయడం ద్వారా ఉద్రిక్తతలు పెంచడానికి రెండు అగ్రరాజ్యాలు ప్రయత్నిస్తున్నవని శ్రీ జనక్ బిహారీదాస్ చేసిన మూడవతో రక్షణమంత్రి అంగీకరించలేదు. భారత్ కృషి చేసినా, ఆసియా పక్కనకి ఆయుధాల సప్లయి ఆగకపోయినచో, తగిన రక్షణ ఏర్పాట్లు సమకూర్చుకొనే విషయంలో మనం వెనుకబడుకుండా తగిన చర్య తీసుకోవలసి ఉన్నది అని ఆయన అన్నారు.

ఆయుధాల సప్లయి సమస్యను ఐక్యరాజ్య సమితి ముందు ప్రస్తావించడం వల్ల ఏదైనా ప్రయోజనం ఉంటుందని తాను భావించడంలేదని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

భారత్ తన అణుశక్తి విధానాన్ని పునః పరిశీలన చేసి, అణు బాంబు తయారు చేస్తుందా? అని శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నించగా శ్రీ స్వరణ్‌సింగ్ బదులు చెబుతూ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలన్న ప్రభుత్వ విధానం అనేక మార్లు స్పష్టం చేయడం జరిగిందని, ఇందులో మార్పులేదని అన్నారు.

1965 వరకు పాకిస్తాన్‌కు అమెరికా నుంచి 150 కోట్ల డాలర్ల విలువగల సైనిక సహాయం అందినదని ఆంతకుముందు శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు. తరువాత 1965 వాత పాకిస్తాన్‌కు చైనానుంచి టాంకులు, విమానాలు, శతఘ్నుల పరికరాలు, మందుగుండు సామగ్రి సహా పెద్ద ఎత్తున ఆయుధాల సప్లయి జరిగినవన్నారు. పాకిస్తాన్‌కు ఇటీవలనే సోవియెట్ యూనియన్ టాంకులు, 130 ఎం.ఎం. తుపాకులు మందుగుండు సామగ్రి, రాడార్ పరికరాలు మున్నగునవి అందినవన్నారు.

రాజధాని మేయర్ ప్రభృతుల విడుదలకై అసెంబ్లీలో విజ్ఞప్తి

కేసుల ఉపసంహరణపై ఇప్పుడేమీ చెప్పజాలమని మంత్రి వెంగళరావు జవాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 26 :

జంటనగరాలలో తెలంగాణా మృతవీరుల స్మారకచిహ్నాల శంకుస్థాపన సందర్భంగా అరెస్టయిన మేయర్, తదితరులను ప్రభుత్వం వెంటనే విడుదలచేయాలని నేడు శాసనసభలో తెలంగాణా ఐక్యసంఘటన సభ్యులు కోరగా, వారిపై కేసుల ఉపసంహరణ గురించి తామిప్పుడే ఏమీ చెప్పజాలమని మంత్రి శ్రీ వెంగళరావు జవాబిచ్చారు.

శాసనసభాభవనం ఎదుటవున్న పార్కులో ఫిబ్రవరి 23వ తేదీన తెలంగాణా మృతవీరుల స్మారక చిహ్నం పునాదిరాయివేసిన సందర్భంలో నిర్బంధంలోకి తీసుకొనబడిన మేయర్, తదితర వ్యక్తులను, నిన్న సికింద్రాబాద్‌లో అరెస్టు చేయబడిన వారిని ప్రభుత్వం సత్వరమే విడదల చేయాలని నేడు శాసన సభలో తెలంగాణా ఐక్యసంఘటన సభ్యులు కోరారు.

సికింద్రాబాద్‌లో నిన్న డిప్యూటీ మేయర్‌ను ప్రశాంతంగావున్నదిరాయివేయనివ్వనందు వలన, ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చినట్లు భావిస్తున్నామని, ప్రభుత్వ విధానాన్ని గురించి స్పష్టమైన ప్రకటన అవసరమని సభ్యులు అన్నారు.

ఫిరంగి పార్కు చుట్టూ ఇంకా కావలి కాస్తున్న పోలీసులను ఉపసంహరించాలని కూడా వారు విజ్ఞప్తిచేశారు. ఈ పార్కు ప్రభుత్వానికి చెందినదో, నగరపాలక సంస్థానికి చెందినదో కూడా త్వరగా నిర్ణయం కావాలన్నారు.

ఇదేసమస్యలు, ప్రభుత్వం కూడా ప్రశాంత వాతావరణం నెలకొన్నదనుకున్నప్పుడు, ఈ విషయాన్నింటిని దృష్టిలో పెంచుకొని సత్వరమే ఒక ఖచ్చితమైన నిర్ణయం చేయడం జరుగుతుంది అని మంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

పార్కు విషయంలో నగరపాలక సంస్థకు సంబంధించి ఇంకా ప్రభుత్వానికి జవాబు ఏమీ రాలేదని, జవాబు అందగానే దానిని, అన్ని ఇతర నిర్ణయాలను దృష్టిలో పెంచుకొని ఒక నిర్ణయం గైకొనడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ప్రతిపక్షాల సభ్యులు అంతకుముందు శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్) నిన్నటి సికింద్రాబాద్ సంఘటనను ప్రస్తావించి సత్వరమే పై అభిప్రాయాలు వెల్లడైనాయి.

పునాదిరాయి ప్రశాంతంగా సాగుకొని నిన్నటి పోలీసులు, ఆ తర్వాత జనం ప్రశాంతంగా వెళ్లిపోతుండగా లాఠీ ఛార్జి జరిపి, విద్యార్థి నాయకుడు శ్రీ మల్లిఖార్జున్‌ను, ఇతరులను దారుణంగా కొట్టారని శ్రీమతి ఈశ్వరీబాయి అన్నారు.

మొన్న ఈ వ్యవహారం గురించి చర్చ జరిగినప్పుడు, నిషేధాజ్ఞలను ఉపసంహరించుకొనడానికి ప్రభుత్వం ముందిన వ్యతిరేకించి, నిన్న సికింద్రాబాద్‌లో పునాదిరాయి వేసుకొని నిర్బంధించుట ప్రభుత్వవైఖరిలో మార్పు వచ్చినట్టు కదా అని స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న ప్రశ్నించారు. ప్రభుత్వ విభాగంలో పరస్పర వైరుధ్యం వ్యక్తమవుతున్నదని, ఆయన చెప్పారు.

నిషేధాజ్ఞలను ఉపసంహరించుకున్నట్లు పోలీసు కమిషనర్ చెబుతున్నారని, ఉపసంహరించుకోలేదనే దోరణిలో ఆంతరంగిక వ్యవహారాల మంత్రి మాట్లాడుతున్నారని అంటూ, ఏది నిజమని డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అడిగారు.

అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలనీ, ఫిరంగి పార్కులో వేసిన పునాదిరాయిని పోలీసుల స్వాధీనంలో నుంచి విడుదల చేయాలని శ్రీ కొండా లక్ష్మణ్, శ్రీ కె. ఎస్. నారాయణ ప్రభృతులు కోరారు.

నిషేధాజ్ఞలను ఉపసంహరించుకున్నారనే వార్తపై తాము ఆశ్చర్యం ప్రకటించినట్లు పత్రికలలో వచ్చిన వార్తల్లో నిజం లేదని మంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

అల్లర్లు చెయ్యాలనేవారు కొందరున్నారనీ, మంచిదికాదు, పద్దు అని నచ్చజెపితే కూడా వినకుండా పురిగింపులు తీసుకుపోవడం జరుగుతున్నదనీ, బస్సులపై రాళ్ళు, మందుగుండు సామాన్లు నిపడం వంటివి జర

(మిగతా 8వ కాలంలో)

పంచాయతీ కార్యనిర్వాహకుల జీతాలు

670 మందికి నిర్ణయం : మంత్రి రామస్వామి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 26 : పంచాయితీ కార్యనిర్వాహక ఉద్యోగులు 736 మందిలో 670మందికి, 1966 మే 26ఉత్తర్వు ప్రకారం జీతం నిర్ణయించడం జరిగిందనీ, ఇంకా 66 మందికి క్రమంగా నిర్ణయం కానలదని, పంచాయితీ రాజ్యశాఖామంత్రి శ్రీ తోటరామస్వామి మొన్న రాష్ట్ర శాసన సభలో శ్రీ ఎం. బి. వీరాంకుశం ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

నాలుగేళ్లయినా ఈ పని పూర్తి గాకపోవటం, ప్రభుత్వం ఆసమర్థతకు నిదర్శనం కాదా అని అడుగగా, అవసరమైన కాగితాలు సకాలంలో లభించక ఆలస్యమైందని మంత్రి తెలిపారు.

శ్రీ ఎం. వెంకట్రామానాయుడు ప్రశ్నకు మంత్రి బదులిస్తూ, బాదంగి పంచాయితీ సమితి ప్రాంతంలో 1968 అక్టోబర్‌లో 500 నాక 79 చెరువులే తెగినవని, అందులో 48 బాగు చేశారనీ చెప్పారు. పంగతా చెరువులో నీళ్లు ఆటంకంవల్ల మరమ్మతులు జరగలేదన్నారు.

శ్రీ పరాంకుశం ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, జీతాల పెంపు పథకం క్రింద పార్వతీపురం సమితిలో 35 వేల రూపాయలువసూలు చేయబడినవనీ, జీతపెంపుసంస్థవారు పట్టాలు రద్దు చేసినందువల్ల అడబ్బు వారికి తిరిగి ఇవ్వబడుతున్నదనీ, తెలియజేశారు.

సమితి అధ్యక్షులు కొత్తగా కాంగ్రెస్‌లో చేరినందున, మూడేళ్ల ఆ డబ్బు ఊరికే ఆలా వుంచివుండుకు చర్య తీసుకోలేదా అని అడుగగా, ఎవరు దీనికి కారకులు అన్న విషయాన్ని కలెక్టరు దర్యాప్తు చేస్తున్నారనీ, వీరికి సచ్చాకి ఎవరు కారకులైనా ప్రభుత్వం చర్య తీసుకొన గలదనీ శ్రీ తోట రామస్వామి బదులు చెప్పారు.

చక్కెర, చెరకు ధరల మధ్య పొత్తు

చక్కెర మిల్లుల యజమానులతో కేంద్ర చర్చలు : లోక్‌సభలో జగ్‌జీవన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :

చెరకు ధరలను, మార్కెట్‌లోని చక్కెర ధరలతో ముడిపెట్టే ప్రతిపాదనపై చక్కెర మిల్లుల యజమానులతో కేంద్రప్రభుత్వం చర్చలు జరుపుతున్నదని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

చక్కెరపై వచ్చే లాభాలలో చెరకు ఉత్పత్తిదారులకు వాటా లభించాలన్న ఉద్దేశంతో ఈ ప్రతిపాదన చేయబడిందని నేడు ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎ.బి. వాజపేయి (జనసంఘం) అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

మరొక అనుబంధ ప్రశ్నకు సహాయ మంత్రి శ్రీ ఎ.పి. షిండే సమాధానమిస్తూ ఈ అనుసంధాన సూత్రం ఏ రూపంలో ఉండగలదన్న విషయం ఇంకా తేలాల్సి ఉందని చెప్పారు.

క్రమబద్ధమైన చక్కెర విధానం ఉండేందుకు వీలుగా దేశంలోని అన్ని చక్కెర ఫ్యాక్టరీలను జాతీయం చేయాలన్న సమస్యను సభ్యులు లేవనెత్తగా, శ్రీ షిండే అంతకు ముందు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చేసిన ప్రకటనను ప్రస్తావించి చక్కెర పరిశ్రమ మన స్వలను చక్కెర మిల్లుల జాతీయం ఎవ్వనను పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమిస్తున్నట్లు చెప్పారు.

దేశంలో అన్ని ప్రాంతాలలోను చక్కెర స్వేచ్ఛగా లభిస్తున్నదని మంత్రి శ్రీ షిండే ప్రకటించారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానంగా శ్రీ షిండే ఈ క్రింది అంశాలు తెలియజేశారు.

1. ఖండసారి, బెల్లం మిల్లులు త్వరగా పాడయ్యే వస్తువులు కాబట్టి ప్రభుత్వం వాటి కొనుగోలు చేయడం కష్టం. 2. ప్రభుత్వం నిర్ణయించిన కనీస ధరల కంటే తక్కువ ధరలను చక్కెర మిల్లులు చెరకు ఉత్పత్తిదారులకు చెల్లించడం చట్టరీత్యా నేరమవుతుంది. ఈ విధంగా చట్టాన్ని ఉల్లంఘించే మిల్లులపై తగు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సలహా ఇచ్చింది.

డాక్టర్ నుశీలానయ్యర్ అడిగిన ప్రధాన ప్రశ్నకు కేంద్ర సహాయమంత్రి శ్రీ ఎ.పి. షిండే సమాధానమిస్తూ చక్కెర, ఖండసారి బెల్లం ధరలు బాగా తగ్గిపోయినవని, కాని చక్కెరపై గల పాక్షిక కంట్రోలు విధానాన్ని పునః పరిశీలించే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని చెప్పారు.

చక్కెరపై పూర్తి కంట్రోలు, లేదా పూర్తిగా కంట్రోలు లేకపోవడం కంటే ఈ పాక్షిక కంట్రోలువల్ల కొన్ని ప్రయోజనాలు చేకూరుతున్నవని, బెల్లం రవాణాపై విధి నిషేధాలు ఉండనక్కర్లేదని రాష్ట్రాలకు కేంద్రం సలహా ఇచ్చినదని తెలిపారు.

మిల్లులలో భారీయెత్తున చక్కెర నిల్వలు ఉన్న దృష్ట్యా, ప్రభుత్వం ఇటీవల లెవీ కోటాను పెంచినదని ఆయన చెప్పారు.

చక్కెర ధరలను మహారాష్ట్రలో తగ్గించకుండా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే తగ్గించి ప్రభుత్వం వివక్షత చూపినదని శ్రీ ఎస్.పి.సి. నాయుడు (కాంగ్రెస్) చేసిన ఆరోపణను శ్రీ షిండే నిరాకరించారు.

టారిఫ్ కమిషన్ సిఫారసుల ప్రాతిపదికపై వివిధ రాష్ట్రాలలో చక్కెర ధరలు నవరించబడినవని మంత్రి పేర్కొన్నారు

రేషన్ షాపులు చౌక దుకాణాలుగా మార్పు

మంత్రి సంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26 : జంటనగరంలో రేషనింగ్ రద్దు చేసిన తర్వాత ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి పార్వతి శ్రీ బి. రాజ నాథాలు గోపాలకృష్ణయ్య తెచ్చిన ప్రతిపాదనకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖామంత్రి శ్రీ ఆనెం సంజీవరెడ్డి సమాధానమిస్తూ రేషన్ షాపులను చౌక దుకాణాలుగా మార్చడం జరిగిందనీ, లోగో రేషన్ కార్డులను గుర్తింపు కార్డులుగా పరిగణించడం జరిగిందనీ చెప్పారు.

నెలకు రెండు వందల రూపాయలు అంతకు తక్కువ ఆదాయం వచ్చేవారికి ఇదివరకటి కార్డులో 75 శాతం బియ్యం లభిస్తుందనీ, అంతకుమించి ఆదాయం వచ్చేవారికి 25 శాతం మాత్రం లభిస్తుందనీ మంత్రి ప్రకటించారు. ఈ పద్ధతి మార్చి ఆఖరు వరకు అమలులో ఉంటుందనీ అప్పటికి ప్రయివేట్ వర్తకుల వద్ద తగినంత నిల్వలు ఉంటాయనీ ధరలుకూడా తగ్గుతాయనీ ప్రభుత్వం అభిప్రాయపడుతోందనీ అందువల్ల అప్పుడు మళ్లీ పరిస్థితులు సమీక్షించి తగిన చర్యలు తీసుకోవడమవుతుందనీ తెలియజేశారు

ప్రజలకు తమ ఆదాయాలను బట్టి ప్రభుత్వం నిర్ణయించిన కోటా ఈ చౌక దుకాణాలలో తప్పక దొరుకుతుందా, మా వద్ద సరుకు లేదని దుకాణాదారులు అనకుండా ఏమి చేయాలి అని పార్వతి శ్రీ బి. రాజ్, వాసిరెడ్డి గోపాలకృష్ణయ్య డాక్టర్ టి.వి.ఎస్ బాలవతిరావు ప్రశ్నించారు. రేషన్ అమలు [illegible] కూడా అదే ప్రకారంగా లభిస్తుందని మంత్రి శ్రీ సంజీవరెడ్డి స్పష్టంచేశారు

ఒంగోలు ఏర్పాటు బిల్లు

శాసనమండలిలో ప్రతిపాదన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు ఫిబ్రవరి 26 : ఈ రోజు సాయంత్రం శాసన మండలిలో రెవిన్యూ మంత్రి శ్రీ ఎ తిమ్మారెడ్డి ఒంగోలు జిల్లా తాలూకా ఒంగోలు ఏర్పాటుకోసం పొందుపరచిన బిల్లునుమొదటి చదువుకొరకు సభకు పెట్టారు. సభ ఇందుకు సమ్మతించింది. శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రసంగంలో గుంటూరు, నెల్లూరు, కర్నూలు జిల్లాలలోని కొన్ని ప్రాంతాలను కలిపి ఏర్పాటయిన ఒంగోలు జిల్లా, రాయలసీమ ప్రాంతాలకు ఒక వారధిగా ఉపయోగ పడగలదన్నారు. రాష్ట్రంలో ఇంకా కొన్ని కొత్త జిల్లాల ఏర్పాటుకు అవసరమయిన సూచనను గౌరవ సభ్యులు చేస్తే వాటిని పరిశీలించి గలవని [illegible] అన్నారు

చంద్రునిపై అగ్నిపర్వతం అధిరోహణకు యత్నం

కేప్‌కెనెడి, ఫిబ్రవరి 26 : అపోలో—13 అంతరిక్ష నౌక వచ్చే ఏప్రిల్ 11వ తేదీన చంద్రమండలానికి ప్రయాణమై వెళ్లవలసి వుంది.

చంద్రమండలంమీద కోన్ క్రేటర్ అనే పేరుగల అగ్నిపర్వతాన్ని అధిరోహించాలని అపోలో—13 వ్యోమగాములు ఆశిస్తున్నారు.

అగ్నిపర్వతంపైకి కూలుకుపోతున్న కోన్ క్రాటర్ వెడల్పు 900 అడుగులు, ఎత్తు సుమారు 350 నుంచి 400 అడుగుల వుండవచ్చునని అంచనా.

మేము కోన్‌క్రేటర్ అగ్ర భాగం సమీపానికి చేరుకొనగలిగితే చంద్రునిపై సుదూర దృశ్యాన్ని చూడగలమని భావిస్తున్నామని అన్ అమెరికన్ ఫ్రెడ్ హెయిస్ (37) నిన్న ఇక్కడ జరిపిన పత్రికాగోష్ఠిలో చెప్పారు.

ఈసారి చంద్రోపరితలంపై ఫ్రెడ్ హెయిస్, కెప్టెన్ జేమ్స్ లోవెల్ (42) విహరిస్తారు.

లెఫ్టినెంట్ కమాండర్ థామస్ మాటింగ్లీ (34) అపోలో ప్రధాన నౌకతో చంద్రుని పరిభ్రమణంలో అంతరిక్షంలో పరిభ్రమిస్తూంటారు. హెయిస్, లోవెల్‌లు అంతరిక్షంలో ప్రయాణంచేసేప్పుడు దీర్ఘకాలం లోపలనే నడకసాగిస్తారు. దాదాపు నాలుగు గంటలపాటు నడుస్తామని, నౌక వెలుపల అయిదు గంటలసేపు వుంటామని హెయిస్ చెప్పారు. మరింత విపులంగా శాస్త్రీయ విషయాలు సేకరించడానికి అంతరిక్షంలో నడిచే కార్యక్రమం నిర్వహించబడింది.

అపోలో—13 యాత్ర కమాండర్ లోవెల్ చంద్రగర్భ సంబంధమైన పరిశోధనలకు కోన్‌క్రేటర్‌ను ప్రాథమిక కేంద్రంగా వినియోగించుకుంటారు.

కోన్ క్రేటర్‌కు ఉత్తరంగా మేరి ఇంబ్రియం అనే ప్రాంతం నుంచి పెక్కు శకలాలు విరజిమ్మబడి చంద్రమండలంలో దాలాభాగానికి వ్యాప్తి చెందినవని భూగర్భ శాస్త్రజ్ఞులు నిర్ణయించారు. వీటిలో కొన్ని శకలాలను సేకరించాలని వ్యవసాయం తలంపు. చంద్రోపరితలంమీద డ్రిల్లింగు పాదనంతో 10 అడుగులలోతు త్రవ్వడం తమ ముఖ్య కార్యక్రమాలలో ఒకటని ఇది ఎంతో క్లిష్ట తరమైన కార్యమని ఫ్రెడ్ హెయిస్ పేర్కొన్నారు. చంద్రుని అడుగుభాగంలో పదార్థాలు దేనితో తయారైన శాస్త్రజ్ఞులు పరిశోధించడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఆయన అన్నారు.

రెవ కాలం తిరువాయి

ఏతా స్నాయనీ అటుపంటి పందిళ్లలో పోలీసుల చర్యతీసు

శృంగవృక్షపుకోట గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

Roc. No 153/70 Dt. 24-2-70

విశాఖపట్నంజిల్లా, శృంగవృక్షపుకోట పంచాయితీ 1970-71 సం.నకు లిఖా [illegible] పరిశీలనలను సమ్మలు చేయుటకు టెండర్లు కోరడమైనది. టెండర్లు [illegible] తే 4-3-70 వ తేదీ సాయంత్రము 5 గంటల వరకు సదరు ఫారంలో [illegible] వారికి అనుమతి పొందగలవారు తీసుకొనబడును. [illegible] ఆఫీసు పనివేళలు వేళలో తెలుసుకొనవలెను.

సామాన్య వివరము	సం. 1970-71 సం.నకు ధరావత్తు
1. 1970-71 సం.నకు కన్సర్వెన్సీ, ఎద్దులకు దాణా సామాన్లు సమ్మలు చేయుటకు.	రు. 50-00 లు
2. 1970-71 సం.నకు ఎద్దులకు ఎండుగడ్డి సమ్మలు చేయుటకు.	రు. 50-00 లు
3. 1970-71 సం.నకు ఆఫీసు స్టేషనరీ సామాన్లు సమ్మలు చేయుటకు.	రు. 10-00 లు

కె. శ్రీనివాసరావు,
ఎక్జిక్యూటివ్ ఆఫీసరు



'రాష్ట్రపతి ప్రసంగం నిరాశా జనకం'

ప్రతిపక్ష నాయకులు డా. రామ సుభాగ్‌సింగ్, ఎన్.జి. రంగాల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: రాష్ట్రపతి ప్రసంగంపై లోక్‌సభలో 15 గంటల చర్చ ప్రారంభమైనప్పుడు ప్రభుత్వ దేశీయాంగ విదేశాంగ విధానాలపై తీవ్ర విమర్శచేయటానికి ప్రతిపక్ష కాంగ్రెసుకు స్వతంత్రపార్టీకి ఒకేమాదిరి అంశాలనేకం కానవచ్చాయి

రాష్ట్రపతి పార్లమెంటు సమావేశించి చేసిన ప్రసంగం చాలా నిరాశాజనకంగా, నిస్సారమైనదిగా ఉన్నదని (వారు) నాయకులు శ్రీ రామసుభాగ్‌సింగ్ విమర్శించారు.

కాని కొత్తకాంగ్రెస్ సభ్యులు శ్రీ కె.హనుమంతయ్య అంతకు పూర్వం చర్చను ప్రారంభిస్తూ రాష్ట్రపతి ప్రసంగం సవరణ విషయంలో సాటిలేనిదిగా ఉండటమేగాక, దేశంలో గల సమస్యలపై కూడా సరియైన దృక్పథాన్ని కలిగిఉన్నది అని, అంతకు పూర్వం చర్చను ప్రారంభిస్తూ అన్నారు.

ఒకవంక సోషలిజం గురించి మాట్లాడుతూనే ప్రభుత్వం రిజర్వు పోలీసు దళాలను పౌరులను సామాన్య ప్రజల స్వేచ్ఛను అణచివేసుటానికి వినియోగిస్తున్నదని డా. రామసుభాగ్‌సింగ్ అన్నారు.

ప్రధానమంత్రి గవర్నర్‌లను తమ పార్టి లాభాలకు ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

స్వతంత్ర పార్టి నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా, డా. రామసుభాగ్‌సింగ్ కూడా పరిపాలనా సంస్కరణల పేరిట వ్యాయస్థానాల స్వేచ్ఛను చెడగొట్టరాదని హెచ్చరించారు.

పసిఫిక్ తీర దేశాలకు పిందూ మహాసముద్రతీర దేశాలకు నైజీరియాలవ గల ముప్పును ఎదుర్కొనే కృషి ప్రభుత్వం ఏ మాత్రం చేయటం లేదని శ్రీ రంగా అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగంలో గాంధి శత జయంతి ప్రసక్తి లేకపోవడంపట్ల శ్రీ రంగా, డా. సుశీలా నయ్యర్ ఇరువురు చాలా విచారాన్ని వ్యక్తం చేశారు.

చర్చ రేపు కూడా జరుగుతుంది.

మార్చి 25 నుంచి సమ్మె

గుంటూరు మునిసిపల్ సిబ్బంది నోటీసు

గుంటూరు, ఫిబ్రవరి 26: గుంటూరు మ్యునిసిపాలిటీకి చెందిన అన్ని కాంట్రాక్టుపద్యోగులు సమ్మె చేయబోవుచుండి దాదా నిన్నటికల్లా సమాధానమివ్వని పక్షాన మార్చి 25 వ తేదీ నుంచి సమ్మె చేయుటానికి నిశ్చయించుకున్నారు. రాష్ట్ర సంయుక్త కార్యాచరణ మండలి ఆదేశాల మేరకు వారి సమ్మెలో పాల్గొనదలచినట్లు వారు. సమ్మె నోటీసును గుంటూరు మ్యునిసిపాలిటీ కార్యదర్శి శ్రీ టాకూర్ లాల్‌కు అందజేశారు.

గిరికి ఓటు వేయాలని దినేష్‌సింగ్ ఒత్తిడి

లెనిచో పార్టి టిక్కెట్టు లభించదని బెదింపు: యు. పి. శాసనసభ్యుల సాక్ష్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26: రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ వి. వి. గిరిని బలపరచకుండా శ్రీ సంజీవరెడ్డికి ఓటు చేస్తే ఎన్నికలలో పార్టి టిక్కెట్టు లభించదని శ్రీ దినేష్‌సింగ్ తమను బెదిరించారని ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయిదుగురు కాంగ్రెస్ (సంస్థ) శాసన సభ్యులు నిన్న సుప్రీంకోర్టు ముందు సాక్ష్యంఇచ్చారు.

శ్రీ గిరిని ప్రధాన మంత్రి బలపరుస్తున్నారని, ఆయనకు ఓటు చేయకపోతే కేంద్రం మద్దతు మీకు ఉండదని కేంద్ర మంత్రి శ్రీ దినేష్‌సింగ్ గత ఆగస్టులో రాష్ట్రపతి ఎన్నికకు కొద్ది రోజులు ముందు లక్నోలో పార్టి సభ్యుల సమావేశాలలో మాట్లాడుతూ తమకు చెప్పారని వారన్నారు.

శ్రీ గిరి తమను కలుసుకొని, తమకు ఓటు చేయవలసిందిగా కోరిన తర్వాత శ్రీ దినేష్‌సింగ్ తమను కలుసుకున్నారన్నారు. మా పార్టీకి మేము కట్టుబడి వుండగలమని, పార్టి అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డికే ఓటు చేయగలమని తాము ఆయనకు చెప్పామని వారన్నారు.

శ్రీ గిరికి ఓటు చేయకపోతే మీరు బాధకు గురి అవుతారని శ్రీ దినేష్‌సింగ్ తమను హెచ్చరించారని కూడా ఒకసాక్షి శ్రీ రామ్ సింగ్ చెప్పారు.

రాష్ట్రపతి పదవికి శ్రీ వి. వి. గిరి ఎన్నిక చెల్లనేరదంటూ దాఖలు చేయబడిన రెండు దరఖాస్తులపై వివరణ సందర్భంలో నిన్న అయిదుగురు న్యాయమూర్తుల ముందు సాక్ష్యమిచ్చిన ఇతర శాసన సభ్యులు, మాజీ మంత్రి శ్రీ బన్సిధర్‌పాండె, శ్రీ జగదీష్‌ప్రసాద్ శ్రీ రాజేంద్ర ప్రతాప్‌సింగ్, శ్రీ బసంత్‌లాల్ శర్మ.

శ్రీ పాటిల్ సాక్ష్యం

నిన్న వివరించబడిన మొదటిసాక్షి పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెస్ (సంస్థ) కోశాధికారి శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ రెడ్డిని పార్టి అభ్యర్థిగా నిర్ణయిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు తీసుకున్న నిర్ణయంవల్ల తీవ్ర పరిణామాలు సంభవించవని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అన్నారని శ్రీ పాటిల్ చెప్పారు.

శ్రీ రెడ్డి నామినేషన్ పత్రంపై శ్రీమతి ఇందిరాగాంధి సంతకం చేసినా, పార్టీ అభ్యర్థిని బలపరుస్తూ ఆమె ఎలాంటి ప్రకటనా చేయలేదని, ఆమె కాలయాపన చేశారని శ్రీ పాటిల్ అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి నైతిక ప్రవర్తనను గురించి ఒకటర్ల దృష్టికి తీసుకుని వస్తూ జారీ చేయబడిన కరపత్రాలు అసత్యమైనవని, విద్వేష పూరితమైనవని, కక్ష సాధించుకొనేందుకు ఉద్దేశించినవని, వీటి కారణంగా ఆయన ఒక్కసారి కూడా ప్రచారం చేయలేక పోయారని, తన పరిస్థితి మరింత కష్టమైనదని పాటిల్ పేర్కొన్నారు.

అజ్ఞాత వ్యక్తిచే ప్రచురింపబడిన ఈ కరపత్రానికి బాధ్యులెవరో తాము దర్యాప్తు చేయలేదని, అది దేశీయాంగ మంత్రి పని అని శ్రీ పాటిల్ అన్నారు. తాము దీనిని ఖండిస్తూ ప్రకటన చేస్తే దానికి మరింత ప్రచారం ఇచ్చినట్టు అవుతుంది కనుక, తాము అలాంటి ప్రకటన చేయలేదని ఆయనఅన్నారు

దీనికి బాధ్యులైన వారిపై పరువునష్టం దావా వేయవచ్చునని, కాని ఆధారం లేదని, అయినా ప్రధానికి దీనితో సంబంధం కలదని తాము పేర్కొంటానని ఆయన అన్నారు.

శ్రీ ఎన్. పి. సి. నాయుడు

సమర్థనపక్షాన శ్రీ ఎన్. పి. సి. నాయుడు (ఎం. పి.) మాట్లాడుతూ, కేంద్ర న్యాయ శాఖ ఉప మంత్రి శ్రీ యూనస్ సలీమనుంచి అందిన కరపత్రాన్ని జతచేస్తూ తాను శ్రీ గిరికి ఒక లేఖ వ్రాశానని, కరపత్రంలో పేర్కొన్న విషయాలను ఖండించవలసిందని, లేనిచో ఇది సక్రమమైన ఎన్నిక కాజాలదని తాను ఆ లేఖలో పేర్కొన్నానని అన్నారు.

పిటిషనర్ల, తనను కలుసుకున్నప్పుడు ఈ లేఖను గురించి ప్రస్తావించ లేదని, కాని తాను స్వయంగా ఈ లేఖను పోస్టు చేశానని ఆయన చెప్పారు.

"శ్రీ గిరికి మీరు ఆలాంటి లేఖఏదీ వ్రాయలేదు అని శ్రీ గిరి తరపు న్యాయవాది శ్రీ దస్తూరీ అన్నారు.

'నేను శ్రీ గిరికి లేఖ వ్రాశాను' అని సాక్షి ధృవపరిచారు.

ఈ కరపత్రంలో పేర్కొన్న అంశాలు 'నైతిక హత్యకు' ఉద్దేశించినవని, 1949 నుంచి శ్రీ రెడ్డి తనకు తెలుసునని, ఆయన ఆలాంటివారు కాదని సాక్షి పేర్కొన్నారు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు శ్రీ కె.సి. శర్మ, శ్రీ ఎస్.పి. మాలిక్ ప్రశ్నకు ఉత్తర ప్రదేశ్ శాసనసభ్యులు సమాధానమిస్తూ, ఈ కరపత్రం తమ మనస్సులో గందరగోళాన్ని, అనుమానాలను రేకెత్తించినదన్నారు. శ్రీ సంజీవరెడ్డి గనుక కరపత్రంలో పేర్కొనటువంటి నడవడిక గల వ్యక్తి అయితే, ఆయనను ఈ ఉన్నత పదవికి ఎన్నుకొనరాదని తాము భావించామన్నారు.

"ఈ ఆరోపణలు నిజమైనవని నేను అభిప్రాయపడ్డాను; అని సాక్షి రామ్‌సింగ్ అన్నారు. అప్పటి యు.పి. కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.ఎస్. బహుగుణ ఈ కరపత్రాన్ని గురించి తాను వ్రాశానని, ఈ కరపత్రం కాంగ్రెసు సంస్థ ప్రచురించిందని, అక్కడనుంచి తాను

(మిగతా 4వ పేజీలో

ప్రభుత్వాలున్నా వటిని తిలక్రిందులు చేయటం జరుగుతున్నది అని కాంగ్రెసు సంస్థ అధ్యక్షులు ఆరోపించారు.

నిన్న సాయంకాలం శ్రీ నిజలింగప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి పాటిల్‌లు చర్చలు జరిపారు.

బీహార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

తివారీ సంకల్పం

పాట్నా, ఫిబ్రవరి 26: మార్చి 16 వ తేదీన ప్రారంభం కానున్న శాసనసభ బడ్జెట్ సమావేశ కాలంలో శ్రీ దరోగాయ్ మంత్రివర్గం పై తాము విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదించదలచినట్లు బీహార్ శాసనసభాపక్ష నేత శ్రీ ఎన్. పి. నాయుడు శ్రీ రామానంద్ తివారీ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

ప్రస్తుతానికి ఈ సమస్యపై ఇంతకు మించి చెప్పడానికి ఆయన నిరాకరించారు.

చిక్కుల వలలో చిక్కినవాడు!

మీకు అవసరము వచ్చినప్పుడే మోటరు కాలిపోవాలా? భలే. చిక్కుల వలలో చిక్కిపోయే రన్నమాట. 'బోనమ్' మోటరు వాడితే ఈలాటి చిక్కులలో పడరు. దీనిలో 'థెర్మల్ ప్రొటెక్టరు' అమర్చబడింది. ఇది మోటరు పేడెక్కి కాలిపోకుండా రక్షిస్తుంది.

బ్లోయర్‌లు, లేథ్‌లు, ఇంటి పంపులు, నీరు కట్టుపంపులు మొదలగు వానికి సింగిల్-ఫేజ్ 'బోనమ్' మోటరు ఉపయోగించండి. ఈ మోటర్లు ½ ఎచ్.పి. నుండి 1 ఎచ్.పి. వరకు స్ప్లిట్ ఫేజ్ రకములు, లేక కపాసిటర్ స్టార్ట్ రకములు లభిస్తాయి. మీ అవసరములకు తగినట్టుగా వివిధ రకముల మౌంటింగ్‌లలో దొరుకుతాయి.

అక్కడఅరువాని మోటరుతో చిక్కులలో పడవద్దు, 'బోనమ్' మోటరుతో చిక్కులుండవు కద్దు!

తయారు: జె. స్టోన్ అండ్ కంపెనీ (ఇండియా) ప్రై. లి.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: స్విచ్‌గియర్ డివిజన్: లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్
పి. ఓ. బాక్స్ 278, బొంబాయి-1 • పి. ఓ. బాక్స్ 619, కలకత్తా-16
పి. ఓ. బాక్స్ 323, న్యూ ఢిల్లీ-1 • పోస్ట్ బ్యాగ్ 5247, మద్రాస్-2

LT-9574R

మద్రాస్ ఎలక్ట్రికల్స్ * విజయవాడ:- శేఖర్ అండ్ రావ్
కాకినాడ: సౌదీసుగో (ఇండియా) ఇండస్ట్రీస్ * సికింద్రాబాద్ యునైటెడ్ ఇంజనీరింగ్ కార్పొరేషన్

సదారంభం సాఫల్యతకు మూలం

విత్తనాల చల్లకం ఫాక్టమ్‌ఫాస్‌తో ప్రారంభించండి. ఇబ్బడైన పంటను ఇంటికి చేర్చండి.
ఫాక్టమ్‌ఫాస్ భారతదేశపు అత్యధికమైన, అగ్రగణ్యమైన ఎన్.పి. సంకీర్ణ ఎరువు. ఫాక్టమ్‌ఫాస్ బహుళోపయోగమైనది. అన్ని పైర్లకు అనుకూలమైనది. అన్ని రకాల నేలలకు కూడ దీనిని మీరు అనేక విధాల వాడవచ్చును. పొదులో వెయ్యవచ్చును. అరుమీద చల్లవచ్చును.
మీ కృషి ఫాక్టమ్‌ఫాస్‌తో ప్రారంభించండి. అది సదారంభం. అందుకు పలం సస్యలక్ష్మి మిమ్ము చల్లగా చూస్తుంది. పుష్కలమైన పంట నిశ్చయంగా ఒనగూడుతుంది.

ఫాక్ట్ కళ్ళకు అందును

ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావన్కూర్ లిమిటెడ్
ఉద్యోగమండల్, కేరళ
ఏరియా ఆఫీసు
సాపూర్‌వాడి, పో. బా. నం. 31, హైదరాబాద్-4

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదం.

"ప్రధాని కొత్త ప్రతిపాదనలు రాజకీయ కుతంత్రాలు"

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప వ్యాఖ్య

బెంగుళూరు, ఫిబ్రవరి 26: మైసూరు-మహారాష్ట్ర సరిహద్దులపై ప్రధాని చేసిన ప్రతిపాదనలు 'రాజకీయ కుతంత్రం'తో కూడుకొని వున్నవని కాంగ్రెసు సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. నిజలింగప్ప వ్యాఖ్యానించారు.

నేటి వాతావరణం తేలంలో ఎక్కడ చూసినా రాజకీయాలతోను, రాజకీయ కుతంత్రాలతోను కలుషితమై పోయి ఉన్నదని ఆయన అన్నారు.

మహాజన్‌సంఘం సిఫార్సులకు వ్యతిరేకంగా పోయే ప్రతిపాదనలు వస్తున్నాయనుకుంటే ఇక దానిని వేరే విధంగా వర్ణించనక్కరలేదని అన్నారు. అవి కుతంత్రంగానే పేర్కొనదగినవి అని ఆయన విలేకరులతో అన్నారు.

మైసూరు మహారాష్ట్రలు రెండిటి పైనా కమిషన్ నిర్ణయాలు పాటించవలసిన బాధ్యత ఉన్నది అని కాంగ్రెసు కార్యవర్గం తీసుకున్న నిర్ణయానికి ప్రధాన మంత్రి ఏ విధంగా వ్యతిరేకంగా పోతారో వారు అర్థం కాకుండా ఉన్నది.

విభజన పూర్వపు కాంగ్రెసు కార్యవర్గ సభ్యునిగా తాము మహాజన్ కమిషన్ నివేదికకు కట్టుబడి ఉంటామని అన్నారు.

ఈ కొత్త ప్రతిపాదనలు మైసూరులో పాటిల్ మంత్రివర్గాన్ని పడగొట్టడానికే ప్రతిపాదించటం జరిగింది అని మీరు భావిస్తున్నారా? అని జవ విలేకరి ప్రశ్నించారు.

అంతే గాక రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజల దృష్టిలో అపకీర్తి పాలు చేయటానికి కూడా ఈ ప్రతిపాదనలు ఉద్దేశించ బడి ఉండవచ్చును అని ఆయన అన్నారు.

అప్పట్లో తాము మహాజన్ కమిషన్ నివేదికకు వ్యతిరేకించామని అన్నారు.

లోగడ అక్టోబర్ 9, 1966లో మహాజన్ కమిషన్‌ను ఏర్పాటు చేసినప్పుడు మహారాష్ట్ర నాయకులు ఎలాంటి షరతు పెట్టకుండా శ్రీ నిజలింగప్ప తమ చేతిలో ఉన్న కరపత్రంలో నుంచి చదివి వినిపించారు. ఆ అచ్చు కరపత్రంలో అవే పత్రికా ప్రకటనల నుంచి తీసుకొనబడినవి.

అంతేగాక అప్పటి కాంగ్రెసు కార్యవర్గ సభ్యులు మహాజన్ కమిషన్ నిర్ణయాలే అంతిమ నిర్ణయాలని అనుకున్నారని, అందుకే రాజ్యాంగ ప్రకారం పార్లమెంటు అన్నంటికన్నా ఉన్నతమైనది కనుక ఈ సమస్యాన్ని బయటకు ప్రకటించడం జరగలేదని కూడా శ్రీ నిజలింగప్ప అన్నారు.

తేలంలో నేడు నుస్థిరమైన ప్రభుత్వాలు లేకుండా పోయాయని, కమ్యూనిస్టు ప్రభుత్వాలున్నచోట శాంతి భద్రతలకు రావు లేకుండా పోయిందని, నుస్థిరమైన సంకీర్ణ ప్రభుత్వాలున్నా వటిని తిలక్రిందులు చేయటం జరుగుతున్నది అని కాంగ్రెసు సంస్థ అధ్యక్షులు ఆరోపించారు.

నిన్న సాయంకాలం శ్రీ నిజలింగప్ప రాష్ట్ర ముఖ్యమంత్రి పాటిల్‌లు చర్చలు జరిపారు.

చదవండి! ★ విజయభేరి ★

(ఉజ్వల ఆధ్యాత్మిక జాతీయ చారిత్రక)

అమృతోత్సవ ప్రత్యేక సంచికలో, సాంఘిక, రాజకీయ, ఆర్థిక విషయాలతో, నిండిన వివిధాలతో తేది 28-2-1970 నుండి శ్రీ జాగర్లమూడి సింధుజవరాపుగారి సంపాదకత్వాన మొదలగుతుంది.

సంవత్సర చందా: రు. 12/- ఏభైంటుకు సరసమైన కమిషన్.

— ప్రతులు రెట్టింపు, నమోదులు —

మేనేజరు, 'విజయభేరి' బృందావనం, నెల్లూరు-1

ధర్మాంధుల నరసింహం. M. L. A., సంస్థాపకులు.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు సం. మాఘ బ : పంచమి
1970 సం. ఫిబ్రవరి 27 శుక్రవారం
శుక్ర: పంచమి: రా. 9.12, స్వాతి: ఉ. 8.00, వర్జ్యం: వ. 1.41 మొదలు 3.18 వరకు.

1970 సం. ఫిబ్రవరి 28 శనివారం
శని: షష్ఠి, రా. 8.35, విశాఖ: ఉ. 8.20, వర్జ్యం: వ. 12.17 మొదలు 1.53 వరకు.

ఆంధ్రపత్రిక
ఆరులేయని యొరరించిన
వరవర యుత్రియనుబ తన మనంబునకుం దా
నొరులకు నని సేయుకునికి
పరాయణము వరము ధర్మపథముల ఫ్లెవ్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసు సం. మాఘ బ. పంచమి
శుక్రవారం

విదేశాంగ విధానం తీరు

—:o:—

రాను రాను భారతదేశం విదేశాంగ విధానం ఎట్లా తయారవుతున్నదంటే, ఆ విధానంలో పూర్వం ఒక వరుసంటూ ఏమన్నా ఉంటే, అది కాస్తా పోయి వట్టి సత్తువలేనిదిగా తయారైపోతున్నది. వియత్నాంలో శాంతికోసం నానా తాపత్రయము పడినటువంటి ప్రభుత్వం ఇప్పుడు లావోస్‌లో ఇంకోరకమైన దురాక్రమణ జరుగుతూ ఉంటే, ఫలానా ఫలానావారు లావోస్‌లో ఫలానా ఫలానా పని చేస్తున్నారని భారత దేశం అనడానికి లేదని, అందుకు కారణం అంతర్జాతీయ కంట్రోలు కమిషన్‌కు భారతదేశం అధ్యక్షత వహిస్తూ ఉండటమేనని భారత విదేశాంగ మంత్రి చెప్పేంతవరకు వచ్చింది. ఆ కంట్రోలు కమిషన్‌కు అధ్యక్షత వహిస్తున్నందువల్లనే లావోస్ దురాక్రమణ [illegible] నుంచి వచ్చిందే [illegible] యుద్ధమునుంచి రాలేదన్న [illegible] చేయడం జరుగుతూ లభిస్తున్నది [illegible] ఉండినవారం [illegible] సుత్తాం సేలు [illegible] విషయాన్ని ప్రపంచం అంతా గుర్తిస్తూ ఉంది అటువంటి వంద [illegible] ఈ దురాక్రమణ అంతరంగంనుంచి పుట్టింది ఎట్లా అవుతుందో తెలియకుండాఉంది. ఇటువంటి ప్రశ్న వచ్చినప్పుడు అక్కడ విదేశీ సైన్యాలు ఉన్నదీ లేనిదీ తేల్చవలసింది అంతర్జాతీయ కంట్రోలు కమిషన్ వారని శ్రీ దినేష్‌సింగ్ సమాధానం ఇచ్చారు.

మామూలుగా చూస్తే ఈ సమాధానాలు బాగా ఉన్నట్లే ఉంటాయి కాని భారత దేశం విదేశాంగ విధానం యొక్క అర్థాన్ని బట్టి చూడవలసుకొంటే అయోమయంగా కనిపించడమేగాక, ఇదంతా ఆ విదేశాంగ విధానం ఒక ప్రత్యేక పద్ధతికి వంచబడుతున్నదా అని గూడా అనిపిస్తుంది. ఈ పద్ధతి మామూలుగా భారతదేశం విదేశాంగ విధానం తన పూర్వపు అర్థాన్ని కోల్పోవడమే గాక, ఆసియాలో పరిస్థితిని, ప్రపంచ పరిస్థితిని గూడా గణించనిదై విబంధత్వానికి దూరమై బలము, అర్థము లేనిదైపోతున్నది.

ఇప్పుడు లావోస్‌లో యుద్ధం జరుగుతున్నది. ఆ యుద్ధం [illegible] తటస్థమయిందీ అందరికీ తెలుసు. అటువంటి సందర్భంలో అది పెరగకుండా అరికట్టడము, లావోస్ తాటస్థ్యం సంరక్షింపబడేట్లు ఏదో ఒక పద్ధతిలో కృషి చేయడము జరగవలసిన స్థితి ఉంది. తిక్కిన దేశాల సంగతి ఎట్లా ఉన్నా, ఆసియాలో పెద్ద దేశాలలో ఒకటి, విబంధ దేశాలలో నాయకత్వం వహిస్తున్న దేశాలలో ఒకటి అవడంచేత, భారత దేశం ఆ విబంధ విధానానికే ప్రతిబంధకాలు ఏర్పడుతున్నప్పుడు వానిని గురించి నిర్మాణాత్మకమైన మార్గంలో ఆలోచన చేయవలసి ఉంటుంది. ఇప్పుడు ఈ లావోస్ వ్యవహారంలో శ్రీ దినేష్ సింగ్ చెబుతున్న దాన్ని బట్టి ఒక్క విషయం మాత్రమే నిర్మాణాత్మకంగా కనిపిస్తున్నది. అది లావోస్ ప్రభుత్వం అడిగితే, వైద్య బృందాన్ని ఒక దాన్ని పంపించగలమనడం అంతకు మునుపే ఇప్పుడు దేశ విదేశాంగ మంత్రి ప్రకటించిన వైఖరిలో విశద దృష్టిగాని, విధానం అన్నదిగాని ఏమీ గోచరించడం లేదు.

—:o:—

కలెక్టర్లద్వారా గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి

కేంద్ర బృందం సూచన

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, ఫిబ్రవరి 26 : గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం కమ్యూనిటీ, వీటిపారుదల, విద్యుచ్ఛక్తి, సౌకర్యాలను కల్పించడం, గిరిజన పరిశ్రమ ఆర్థిక సహాయ సంస్థకు పెచ్చు విధులను కేటాయించడం అవసరమని శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల గిరిజన ప్రాంతాల అధ్యక్షులు, అధికార, అనధికార ప్రముఖులు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికా సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ వి. ఎం. భిడే నాయకత్వానగల కేంద్ర బృందంపై మూడు జిల్లాలలో పర్యటనను నిన్న పూర్తిచేసి ఇక్కడకు చేరుకొన్నది. ఈ బృందం ఖమ్మంజిల్లాలో కూడా పర్యటించిన అనంతరం హైదరాబాద్ వెళ్ళి ముఖ్యమంత్రితోను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోను రేపు శుక్రవారంనాడు చర్చలు జరుపుతుంది.

రెవిన్యూబోర్డు సభ్యుడు, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీ ఐ. జె. నాయుడు, గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ పి. కనకలింగారావు కూడా ఈ జట్టు పర్యటనలో పాల్గొన్నారు. శ్రీకాకుళంజిల్లా యాత్రలో కేంద్ర బృందం, నక్సలైట్ నాయకుడు బరిడి మాస్టర్ వెంకటపు సత్యనారాయణ కలుసుకోగా అయిన భద్రగిరి సమితిని కూడా సందర్శించింది.

గిరిజన ఆర్థిక సహాయసంస్థ నడుపుతున్న ఆశ్రమం పాటశాలలను, ఉపాధికల్పన సంస్థలను కూడా బృందం పరిశీలించింది.

శ్రీకాకుళంజిల్లా కలెక్టర్ శ్రీ బి. ఎస్. యుగంధర్, గిరిజన సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ వి. సూర్యనారాయణ కూడా వీరి వెంట వున్నారు. కేంద్రబృందం విన్న పాడేరు, కొయ్యూరు ఏజెన్సీ బ్లాకుగ్రామాలను సందర్శించింది. కలెక్టర్ శ్రీ పి. ఎల్. శివరామ్ గిరిజన ప్రాంతాలలో ఎక్కువగా రహదారులను నిర్మించాలని, వంతెనలను కట్టాలని, వ్యవసాయ ప్రయోజనాల కోసం గొట్టపు బావులను త్రవ్వాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖజిల్లాలో 2500 చదరపుమైళ్ల మేరకు వున్న ఏజెన్సీ ప్రాంతాలలో పరిలయిన పోలీసు కావలి కొరకు రు. 2న్నర కోట్ల రూపాయలను కేటాయించాలని విశాఖ పోలీసు అధికారులు కోరినట్లు తెలుస్తున్నది.

కేంద్రబృందం సభ్యులు ఆంధ్రపత్రిక విలేఖరితో మాట్లాడుతూ, గిరిజన ఆర్థిక సహాయసంస్థ నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, ఆశ్రమ పాటశాలలు చక్కగా వున్నాయన్నారు. గిరిజనోద్ధరణకు అన్ని శాఖల మధ్య సమన్వయం పుండాలని, ప్రతి జిల్లాలో ఏజెన్సీ పనులు ఆ యా ప్రాంతాల సమగ్రాభివృద్ధికిగాను కలెక్టర్‌ద్వారా జరగాలని వారు భావించారు. ఏజెన్సీ ప్రాంతాలకు కేటాయించబడిన మొత్తాన్ని రూ. 75 కోట్ల నుంచి 30 కోట్లకు రాష్ట్రప్రభుత్వం సవరించినట్లు తెలిసింది. పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందేటట్లు చేయడంలో తాము సహాయపడగలమని కేంద్రబృందం సభ్యులు హామీ ఇచ్చారు. గిరిజన ఆర్థిక సహాయ సంస్థ జనరల్ మేనేజర్ శ్రీ వి. చంద్రమౌళి అస్వస్థులుగా వుండడంవల్ల ఈ పర్యటనలో పాల్గొనలేకపోయారు.

వైద్యే బడ్జెట్‌కు పూర్తి వ్యతిరేకత

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ నిర్ణయం : సామాన్యునిపై హెచ్చుభారం పడినందుకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 :

రవాణా రేట్లను, ప్రయాణ ఛార్జీలను పెంచినందుకుగాను రైల్వేబడ్జెట్ ప్రతిపాదనలను మొత్తంగా వ్యతిరేకించాలని కాంగ్రెసు పార్లమెంటరిపార్టీ నిర్ణయించింది.

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సర్వ సభ్య సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. రవాణా రేట్లు, ప్రయాణ ఛార్జీలు పెంచిన ఫలితంగా ఆదనపు రాబడి 39 కోట్ల రూపాయలు వుంటుందని బడ్జెట్‌లో పేర్కొన్నందున ఈ పెంపుదల ప్రతిపాదనలు నామమాత్రమైనవిగా, పరిగణించ వీలులేదని పార్టీ సంప్రసభ్యసమావేశం అభిప్రాయపడింది.

సమావేశానంతరం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నాయకుడు, (మాజీ రైల్వే మంత్రి) డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ నామమాత్రపు పెరుగుదల అంటే అర్థం కొన్ని లక్షలు మాత్రమే వుండాలని, కోటి రూపాయల పెంపే నామమాత్రపు పెరుగుదల కాదని చెప్పారు.

రైల్వే బడ్జెట్ ప్రతిపాదనలు సామాన్యులకు, విద్యార్థులకు నగరవాసులకు తీవ్ర భారం కలిగిస్తున్నవని ఆయన అన్నారు.

తాను రైల్వేమంత్రిగా పనిచేసినప్పుడు రైలు రవాణా రేట్లనుగాని, ప్రయాణ చార్జీలనుగాని పెంచలేదని, ఇలాంటి చర్యలు తీసుకోవలసింది గా క్రింద టేడు శ్రీ మొరార్జీ దేశాయ్‌కూడా తనపై వత్తిడి తీసుకురాలేదని డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ చెప్పారు.

రైల్వే బడ్జెట్‌పై వర్చించడానికి పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడొక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్లమెంటులోని వివిధ పక్షాల నాయకులు ఈ సమావేశానికి హాజరవుతారు. కాని తనకుమాత్రం ఆహ్వానం రాలేదని ఆయన తెలిపారు.

3¼ ఎకరాల లోపు కమతాలపై శిస్తురద్దు

యు. పి. ప్రభుత్వ నిర్ణయం

లక్నో, ఫిబ్రవరి 26 : 3¼ ఎకరాలలోపు కమతాలపై భూమిశిస్తు రద్దు చేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిన్న నిర్ణయించింది.

ఈ విషయమై శాసనసభలో ఒక బిల్లు తీసుకు రావడం జరుగుతుందని, వచ్చే ఫసలీ సంవత్సరం నుంచి ఈ నిర్ణయం అమలులోకి వస్తుందనీ ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ మంత్రి వర్గ సమావేశానంతరం పత్రికా విలేఖరులకు చెప్పారు.

3¼ ఎకరాలలోపు కమతాలపై శిస్తు రద్దు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి శిస్తు ద్వారా వచ్చే రు. 23 కోట్లు ఆదాయంలో సుమారు రు. 7 కోట్ల నష్టం రాగలదని శ్రీ సింగ్ చెప్పారు.

ఈ సరుపాయాన్ని 12 న్నర ఎకరాలలోపు కమతాలకు వర్తింప జేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించ గలదని ఆయన చెపారు.

కమతాలు ముక్కలయ్యే ప్రమాదాన్ని నివారించేందుకు ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలార్చారు.

యు. పి. మంత్రి వరం కొత్తకాంగ్రెసుచేరే నిర్ణయం

లక్నో, ఫిబ్రవరి 26 : కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు, రాష్ట్రకాంగ్రెసుకార్యవర్గం విన్న సంయుక్తంగా సమావేశమై బి. కె. డి.తో మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు చేయాలన్న నిర్ణయాన్ని అంగీకరించారు. బి. కె. డి. ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి శ్రీ చరణ్ సింగ్ నాయకులు.

స్త్రీల నగలపై సంపదపన్ను వేలదు

— సుప్రీం కోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26

సంపద పన్ను మదింపుచేసేటప్పుడు స్త్రీలు ధరించిన నగలను పరిగణనకు తీసుకోనరాదని సుప్రీంకోర్టు నిన్న తీర్పు యిచ్చింది.

సంపదను మదింపుచేసే పన్ను విధించటానికి నగల విలువను చేర్చరాదని సుప్రీంకోర్టు భావించింది.

గుజరాత్ హైకోర్టులో యిచ్చిన ఒక తీర్పుపై గుజరాత్ రాష్ట్ర సంపద పన్ను అధికారి సంతృప్తి చెందక సుప్రీంకోర్టుకు అప్పీలు పెట్టుకున్నారు. సుప్రీంకోర్టువారు ఆ కేసును కొట్టివేశారు.

శ్రీమతి అరుంధతి బాలకృష్ణ అనే ఆమెకు గల నగలకు సంపద పన్ను వేసేటందుకు కమిషనర్ పూనుకోనడంలో యీ కేసుఉత్పన్నమైనది. ఆమెకు 80 వేల రూపాయిలు విలువ చేసే నగలున్నాయి. అవన్నీ తాము ధరించే నగలేనని ఆస్తి రూపంలో ఉంచుకుంటున్నవి కావని ఆమె వాదించారు.

కమిషనర్ అది సంపదలో భాగమేనని భావించారు. హైకోర్టు శ్రీమతి అరుంధతి బాలకృష్ణ పక్షమే తీర్పు యిచ్చింది.

వ్యక్తి సొంత వాడకానికి ఉంచుకున్న నగలపై మినహాయింపు నగలకు సంబంధించిన చట్టంలోని సెక్షను 5 లో 1వ ప్రకరణం లోని 8వ అంశం ప్రకారం వస్తుంది అని న్యాయమూర్తి కె. ఎస్. హెగ్డే తీర్పులో పేర్కొన్నారు.

నగలను స్త్రీలు విరివిగా తమ అలంకారానికై వాడుతారు ముఖ్యంగా యీదేశంలో నగలంటే స్త్రీలకు మోజు. అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

ఉపాధ్యాయుల కొత్త స్కేళ్లు

రాష్ట్రప్రభుత్వ నిర్ణయం

మార్చి 1 ప్రాంతాల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 26 : ఉపాధ్యాయుల వేతనాలకు సంబంధించి, కొఠారి సంఘం సిఫార్సులపై ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చి ఒకటవ తేదీకి అటో, యిటో ప్రకటించగలమని, విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మొన్న రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

శ్రీ వి. పాలెల్ల ప్రశ్నకు బదులుగా మంత్రి పై ప్రకటన చేశారు.

ఈ స్కేళ్ల అమలు విషయంలో తమ నమోదయం ఏమీ ఉండదని కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యనే వ్రాసివుందని, ఈ ఆలస్యం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటించ గలమని మంత్రి తెలిపారు.

బడ్జెట్‌లో చేర్చకుండా యిలా చెప్పడం విపరీతంగా లేదా అని అడుగగా, విపరీతమేమీ లేదనీ సరిగానే ఉన్నదని విద్యామంత్రి, ముఖ్యమంత్రి కూడా అన్నారు.

పంశేదార ప్రాజెక్టు మేదయిదన శాసనమండలిలో ఆర్థికమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26: వంశధార ప్రాజెక్టు మొదటి దశ పథకాన్ని కేంద్ర జల విద్యుచ్ఛక్తిదారి కి పరిశీలన నిమిత్తం పంపడం జరిగిందని ఈ మండలి అమోదం లభించగానే మొదటిదశ చేపట్టగలమని ఆర్థికమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి నిన్న రాష్ట్ర శాసనమండలిలో చెప్పారు.

శ్రీ పి. వి. అప్పలనాయుడు ప్రశ్నకు నీటి పారుదలమంత్రి తరపున జవాబిస్తూ ఈ పథకం గత మాసం 25 వ తేదీన జల విద్యుచ్ఛక్తిదారికి పంపడం జరిగిందని మంత్రి అన్నారు.

పోచంపాడు ప్రాజెక్టు

పోచంపాడు ప్రాజెక్టు పై గత మాసం వరకు 14 కోట్ల 50 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని శ్రీ కె. రోశయ్య ప్రశ్నకు జవాబుగా శ్రీ విజయభాస్కరరెడ్డి చెప్పారు. మార్పు చేసిన అంచనాల ప్రకారం ఖరారు కానందువల్ల పోచంపాడు ప్రాజెక్టుకు మొత్తం ఎంత ఖర్చు అవుతుందో యిప్పుడే చెప్పలేనని ఆయన అన్నారు.

1971 జనవరిలో కామన్వెల్త్ ప్రధానుల సభ

లండన్, ఫిబ్రవరి 26 : ఈమారు కామన్వెల్త్ ప్రధానుల, ప్రభుత్వాధినేతల సమావేశం 1971 జనవరి మాసంలో సింగపూర్‌లో జరుగుతుందని ఇక్కడ దవుత్య వర్గాల వారు తెల్పారు.

కామన్వెల్త్ దేశాల హైకమీషనరు, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులు నేడు ఇక్కడ సమావేశై ఈ నిర్ణయానికి వచ్చినట్లు వారు పేర్కొన్నారు.

సమావేశానికి సింగపూర్ ప్రధానమంత్రి శ్రీ లీకువాన్‌యూ అధ్యక్షత వహిస్తారు. బ్రిటిష్ ప్రధానమంత్రికి బదులు మరొకరు అధ్యక్షత వహించడం ఈ సమావేశాల చరిత్రలో ఇదే ప్రథమం అవుతుంది.

రాష్ట్రపతి ఎన్నిక

(3 వ పేజీ తరువాయి)

పొందానని తనకు చెప్పబడిందని శ్రీ రామ్ సింగ్ అన్నారు.

ఈ పాట్టులు అయిదుగురిలో ఎవరూకూడా అప్పటి ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాతో ఈ కరపత్రాన్ని గురించి సంప్రదించలేదు.

పాట్టులో ఒకరయిన శ్రీ రాజేంద్ర ప్రతాప్‌సింగ్ మాట్లాడుతూ, శ్రీ కమలాపతి త్రిపాఠీ శ్రీ సంజీవరెడ్డికి ఓటు చేయవలసిందిగా ఆగస్టు-13వ శాసనసభ్యులకు ఒక లెప్ జారీచేశారని, ఆ మరునాడు అంతరాత్మ ప్రబోధానుసారం ఓటు చేయవలసిందని త్రిపాఠీ అన్నారని, కరపత్రం కారణంగా శ్రీ త్రిపాఠీ మనసు మార్చుకొని ఉండవచ్చునని తాను భావిస్తున్నానని అన్నారు.

విశాఖపట్నం జైలు వ్యవహారాలలో లోపాలు

మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 26: విశాఖపట్నం సెంట్రల్‌జైలునుంచి 11 మంది నక్సలైటులు పరారయినారని శ్రీ వేమయ్యకు నిన్న శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి బదులుగా విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానం చెప్పారు.

జైలునుంచి నక్సలైటులు ఎలాతప్పించుకు పోయినది ప్రస్తుతం పోలీసుదర్యాప్తులో కలదని దర్యాప్తు ఫలితంకోసం నిరీక్షిస్తున్నామని ఆయన చెప్పారు.

విశాఖపట్నం జైలు పరిపాలన వ్యవహారాలలో అనేక లోటుపాట్లు ఉన్నట్లు కనుగొనడం జరిగిందని ఫలితంగా కొంతమంది జైలు సిబ్బందిని సస్పెండు చేయడంజరిగిందని అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెపుతూ అన్నారు.

హైకోర్టులో జూనియర్ గవర్నమెంటు ప్లీడర్లను నియమించాలన్న నిర్దిష్ట ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం ముందు లేదని విద్య మంత్రి చెప్పారు.

అనంతపురంలోని ఆరుబయలు జైలులో ఒక వ్యవసాయక్షేత్రం ప్రారంభంచడంజరిగిందని శ్రీ పి. ఒ. సత్యనారాయణరాజుకు మంత్రి తెలియజేశారు. వ్యవసాయ క్షేత్రం మొత్తం విస్తీర్ణం 1427 ఎకరాలు. దానిలో 610.41 ఎకరాలు సాగుకు లాయకి అయిన మెట్ట 306 ఎకరాలు సాగుకు ఉపయుక్తంచేశారు. 1969 డిసెంబరు 8 వ తేదీ 260 ఎకరాలలో పైరు ఉంది.

ప్రసిక్యూషన్లు డైరెక్టరువదనిని నెలకొల్పాలన్న ప్రతిపాదన ఏదీ లేదని అదే సభ్యునికి మంత్రి చెప్పారు. ఇప్పుడు ప్రసిక్యూషన్ డైరెక్టరు శాశ్వత పదవి ఒకటి ప్రసిక్యూషన్ ఆఫీసర్ డైరెక్టర్ తాత్కాలిక పదవి ఒకటి ఉండనే వుంది. క్రమశిక్షణ వ్యవహారాలకు సంబంధించిన ట్రిబ్యునల్‌ముందు గల క్రమశిక్షణ సంబంధమైన ప్రభుత్వం తరపున యీ అధికారులు దర్యాప్తు జరుపుతారు.

ప్రభుత్వ అనుమతి లేకుండా కె. సి. కెనాల్ నీటిని వినియోగించినందుకు కర్నూలు, కడప జిల్లాలలోని కె. సి. కెనాల్ కిందగల ఆయకట్టు వ్యవసాయదారుల పై రు. 2823172 ల మేరకు ప్రభుత్వం అవరాధాలు 1976 ఫసలీలో విధించిందనీ రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి శ్రీ శివయ్యకు చెప్పారు. ఆయకట్టుదారుల పై గల పెనాల్టీలను రద్దు చేసే విషయంగాని ఉపసంహరించుకొనే విషయం గాని ప్రభుత్వం పరిశీలిస్తుందా అని అడుగగా మంత్రి అవునని సమాధానం చెప్పారు. కె. సి. కెనాల్ కింద 1378వ ఫసలీకి రాబీ పంటకాలంలో రెండవ పంటకు అదనపు ప్రాంతాలను అనుమతించడం లోకశ్రేయస్సు చేయడంలకు సంబంధించిన సమస్యలు చర్చించడం జరిగింది. అయితే సమస్యల పై నిర్ణయాలు ఏవీ తీసుకోలేదు. అని మంత్రి చెప్పారు. 1969 ఏప్రిల్ 1వ నాటికి కె. సి. కాలువను కట్టి వేయాలని, రాబీ పంటకాలంలో సాగుకుస్వల్పకాలిక వరి పంటలను ప్రోత్సహించాలని సమావేశంలో నిర్ణయించారు అని అన్నారు.

పెనాల్టీలు విధించిన భూములు గత మూడు సంవత్సరాలనుంచి 10 సంవత్సరాల వరకు సాగులో వున్నాయని మరొక ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

అధికారోల్పత్తి పథకం క్రింద అధికారోత్పత్తి రాయితీలు ఉన్నందున 1375వ ఫసలీకి ముందు పెనాల్టీలు విధించలేదని మంత్రి చెప్పారు. నిబంధనలకు సంబంధించిన పొంతేలిక దుల్లంఘనం విషయంలో పెనాల్టీల రద్దుకు తూసిద్దారకు అధికారం ఉంది.

అక్రమ సాగును అరికట్టడానికి జారీచేసిన సాధారణ ఆదేశాల ననుసరించి 1375వ ఫసలీనుంచి పెనాల్టీలు విధించారు.

అక్రమ సాగుకుగాను పెనాల్టీలు విధించబడిన కొందరు రైతులు ప్రార్థనాపూరు తాలూకా వెలవల్లి గ్రామంలో ఆయకట్టు లోకాలజేషను కోసం దరఖాస్తులు పెట్టారు. వాటిని చూడడం జరుగుతున్నది. శాశ్వతంగా ఆయకట్టులో చేర్చాలన్న విజ్ఞప్తి పబ్లిక్ వర్క్స్ శాఖ వారితో సంప్రతించి తప్పక పరిశీలించడం జరుగుతుంది.

—:o:—

కలకత్తాలో నలుగురి మృతి

రెండు కార్మిక సంఘాల మధ్య సంఘర్షణ ఫలితం

కలకత్తా, ఫిబ్రవరి 26: జనవరి 30 నుంచి—డిసెంబర్‌లో జనవరియా పోలీసుస్టేషన్ పరిధిలోని బెనారి సమీపాన ఒక బొగ్గు గని ప్రాంతంలో రెండు ప్రత్యర్థి కార్మిక సంఘాల మధ్య జరిగిన తుపాకి కాల్పులవల్లను పోలీసుల జరిపినతుపాకి కాల్పులవల్లను నేడు నలుగురు వ్యక్తులు మరణించారు.

ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారనీ, తుపాకి గాయాలు తగిలిన మరో ఇద్దరు వ్యక్తులలో ఒకరు ఆస్పత్రిలో మరణించారనీ పశ్చిమ బెంగాల్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎం. ఘోష్ ఈ సాయంత్రం పి. టి. ఐ. విలేఖరికి చెప్పారు.

జనవరి 30 నుంచి అందిన వార్తలను ఉటంకిస్తూ, రెండు ప్రత్యర్థి కార్మిక సంఘాలకు చెందిన కార్మిక బృందాలు ఈ ఉద్యమం సంఘర్షణకు తలపడ్డారనీ, ఉద్యమ వర్గాలవారుగాల్లు, బాంబులు, తుపాకులు ఉపయోగించుకున్నారనీ శ్రీ ఘోష్ తెల్పారు.

పోలీసులు ఈ సంఘర్షణలో జోక్యం కల్పించుకుని తుపాకి కాల్పులు జరిపారని కూడా ఆయన చెప్పారు.

ఇంకా వివరాలు అందలేదు.

ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, మరణించిన నలుగురు కార్మికులలో ముగ్గురుమార్చిస్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారని తెల్పారు.

—:o:—

అణుబాంబు తయారీ సమస్య

లోక్‌సభలో సభ్యులప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26 : పాకిస్తాన్, చైనాలు శీఘ్రగతిని తమ అణుశక్తిని అభివృద్ధి చేసుకుంటున్నందున భారత తన అణుశక్తి విధానాన్ని మార్చుకొని అణుబాంబును ఉత్పత్తి చేస్తుందా ? అని నేడు లోకసభలో శ్రీ నితిరోజ్‌సింగ్ చౌధురి ప్రభృతులు ప్రశ్నించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈ ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిస్తూ సభ్యుల ఆందోళనను ప్రభుత్వం గుర్తిస్తున్నదనీ, అయితే అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించేందుకు వీలుగా తన కార్యక్రమాన్ని విస్తరించేందుకు శాస్త్రీయ, సాంకేతిక శక్తిని అభివృద్ధి చేసుకోవలసుతన ప్రస్తుత విధానం దేశ శ్రేయస్సు దృష్ట్యా ఉత్తమమైనదనీ ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు.

ఈ సమయంలో దేశరక్షణ, భద్రత అనే రాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తన విధానాన్ని నిరంతరం సమీకరణ చేస్తూ ఉంటుందని కూడా ప్రధాని తెలిపారు.

* దినఫలం *

విశ్వావసు సంవత్సరం : ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి 9—12 వరకు తిథి పంచమి కిడ్డి, తరువాత షష్ఠి. ఉదయం 8—00 గంటలవరకు నక్షత్రం పంచమి కాదు. 28 శనివారం రాత్రి 8—[illegible] వరకు తిథి పంచమి. [illegible] పంచమి కాదు. ఉదయం 8.20 వరకు నక్షత్రం పంచమి. కాదు. తరువాత పంచమి. ప్రయోదశాలు: ఫిబ్రవరి 27 శుక్రవారం రాత్రి 9—12 వరకు తిథి పంచమి కాదు.

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం : ఫిబ్రవరి 27 — గ్రహబలం అనుకూలంగా ఉంది. వృత్తి వ్యాపారాల్లో మీరు విశేషమైన ప్రయత్నం చేయకుండానే అనుకూలమైన మార్పులు వస్తాయి. సహవాసములో కూడిన వ్యవహారాలు తప్పకుండా లాభిస్తాయి. ఉద్యోగంలో మీకు మునుముందు ఉపయోగించగల మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. విలాస యాత్రలు చేస్తారు. విద్యార్థులకు క్లాసు రాగల అవకాశం ఉంది.

27 2.1970 శుక్రవారం
ఆ. సం. 1891 ఫాల్గుణ మాసం 8

మేషం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఈదినం పూర్తి చేయడం మంచిది. ఆర్థిక వ్యవహారాలు ప్రత్యేకంగా ఉంటాయి. బంధు మిత్రులను కల్పుకోగలరు. అశ్విని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

మీకు యిష్టం లేకపోయినా, ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవలసివస్తుంది. వ్యాపారంలో పోటివారితో పోటీ పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి. మృగశిర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీకు ప్రత్యేక కరంగా ఉంటుంది. బంధు మిత్రులను కల్పుకోగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కర్కాటకం

ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. ప్రయాణాలు ఫలప్రదం చేస్తారు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. పుణ్య కార్యాలు చేస్తారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య

అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. పుణ్య కార్యాలు చేస్తారు. ఉత్తరాషాఢా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రత్యాపకరంగా ఉంటాయి. సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. మిత్రుల సహాయం లభించగలదు. మూలా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో మెరుగుకూరని కార్యభారాన్ని మోస్తారు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మాత్రం కొంచ

★ అవి - ఇవి - అన్నీ ★

"యమలోకపు గూఢచారి"లో రాజు అనే కుర్రవాడు, నటి కృష్ణకుమారి.

యమలోకపు గూఢచారి

శ్రీ ఉదయభాస్కర్ పిక్చర్స్ వారి యమలోకపు గూఢచారి చిత్రం విడుదల కానున్నది. కృష్ణకుమారి, జగ్గయ్య, పద్మశ్రీ రేలంగి, సూర్యకాంతంలు నటిస్తున్నారు. జ్యోతిలక్ష్మి విజయలలిత నృత్యాలు చేశారు.

దర్శకుడు : పి. శ్రీనివాస్, కథమాటలు : రాజశ్రీ, పాటలు : నారాయణరెడ్డి, ఆరుద్ర, రాజశ్రీ ప్రభృతులు. కివాలెక్సి సంగీతం.

ధర్మ హో పకార్ కే

నందా, జితేంద్రా, సంజీవ్‌కుమార్ కొత్త నటి నీనితిత్ నన్నయ్యాలాల్ మొదలైన వారు నటించిన ధర్మ్ కహ్ పుకార్‌కే అనే హిందీ చిత్రం వచ్చే నెలలో ఆంధ్రదేశంలో విడుదల కానున్నది. దుర్గాల్‌గుహో సారథ్యం వహించిన యీ చిత్రంలో పాటలకు బాణీలు సమకూర్చినది లక్ష్మీకాంత్ ప్యారేలాల్ లు.

షరాపత్

అశోకకుమార్, ధర్మేంద్ర, హేమమాలిని, జగదీష్, అభిభట్టాచార్య, కల్యాణ్ యాలాల్, మీనాక్షి సాహిణి ముఖ్యుల వారితో సెవన్‌టర్న్స్ పిక్చర్స్‌వారు అనిత్ సేన్ దర్శకత్వంలో నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం 'షరాపత్' 'సజేందుభోష్ స్క్రీన్‌ప్లే, కృష్ణచందర్ మాటలు, ఆనంద్‌బక్షీ పాటలు వ్రాయగా లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చారు.

ప్రేమ్‌పూజారి

మహాదేవమోహన్ పల్లెటూరి పిల్ల సుమన్‌నా, జీవితా గూడచారినీనా, ప్రేమ్‌చోప్రా విలన్‌గా నటించిన ఈ చిత్రంలో దేవానంద్ కథానాయకుడు. అదే కథకుడు, స్క్రీన్‌ప్లే మాటల రచయిత, దర్శకుడు, నిర్మాతను మొదలు పాటలు వ్రాస్తే ఎస్. డి. బర్మన్ సంగీతం సమకూర్చారు.

ఎన్. టి. ఆర్. ఎస్టేట్స్ వారి ప్రథమ చిత్రం

ఎన్. టి. ఆర్. ఎస్టేట్స్ అనే నూతన నిర్మాణ సంస్థ తమ మొదటి చిత్రం తాలాక్ కట్టి పాటలను ఈనెల 26 వ తేదీ రికార్డు చేసింది. షూటింగు ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించనున్నారు. సంగీతంలో ఎస్.టి. రామారావు, జగ్గయ్య, ఎస్.వి. రంగారావు, సావిత్రి, వాణిశ్రీ, పద్మనాభం, రేలంగి వగైరా ప్రముఖ తారాగణం వుంటుంది. ఈ చిత్రం దర్శకులు టి. యోగానంద్.

"వారిసి"లో హేమమాలిని

నిక్. క్యోం. దూర్ ఉహా

15 రోజులపాటు యూనిట్ మధ్యప్రదేశ్ (నిక్కడు) క్యోం (ఎందుకు) కహా (ఎక్కడ) అనే సినిమా షూటింగ్ బొంబాయి నూరీస్ స్టుడియోలో జరిగింది. ధర్మేంద్ర, జితేంద్రలు నటిస్తున్నారు. సంగీతం కల్యాణ్‌జీ, ఆనంద్‌జీ. స్క్రీన్‌ప్లే ధ్రువ్ చటర్జీ.

చిరాగ్

ఆశాపరేక్, సునీల్‌దత్, ఓంప్రకాశ్ ప్రధాన పాత్రలు నిర్వహించిన సుచిత్రా వారి ఈస్ట్‌మన్‌కలర్ హిందీ చిత్రం 'చిరాగ్' మార్చి మొదటి వారం ఆంధ్రలో విడుదల కానుంది. ఈ చిత్రానికి దర్శకుడు రాజ్‌ఖోస్లా. సంగీత దర్శకుడు : మదన్‌మోహన్.

'ఆంధ్ర నాటకరంగ చరిత్ర' ఆవిష్కరణ

1970 జనవరి 26 వ తేదీ రిపబ్లిక్ దిన సందర్భంలో నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు 25 సంవత్సరాల నాటకచిత్ర జీవిత రజతోత్సవం సందర్భంగా ఫిల్మ్ జ్యువెల్స్ సమర్పణలో అప్పారావు స్టూడియోలో శ్రీ సుందర్‌లాల్ నహాతా అధ్యక్షతన మద్రాసు అబ్బాస్ బజార్‌లో అతివైభవంగా జరిగింది. తెలుగు, తమిళ సినిమారంగాలలోని ప్రముఖ కళాకారులతోనూ, సందర్భాన్ని ప్రముఖ పాత్ర వేయుటతోనూ, నేటి అభిమానులతోనూ సభాస్థలి కిక్కిరిసి పోయింది. సినిమామేధ పద్మశ్రీ నాగయ్య, పద్మశ్రీ నాగేశ్వరరావు పద్మశ్రీ శివాజీ గణేశన్, శ్రీ ఎస్. వి. రామారావు, పద్మశ్రీ ఘంటసాల, సి. హెచ్. నారాయణ, లింగం సావిత్రి, శ్రీమతి పద్మిని, కుమారి జయలలిత, శ్రీ ఏ. ఎల్. శ్రీనివాసన్, శ్రీ కాగర జగ్గయ్య, ఎం. సి. గౌడ్ మంత్రులు ఆంధ్రప్రదేశ్ సమాచారశాఖామాత్యులు శ్రీ శ్రీ అక్కిరాజు వాసుదేవరావు మొదలైన ప్రముఖుల సమక్షంలో రంగస్థల సినీనటుడు శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి 20 సంవత్సరాలుగా కృషిచేసి వ్రాసిన ఆంధ్ర నాటకరంగ చరిత్ర గ్రంథాన్ని ప్రఖ్యాత దక్షిణ భారత నటుడు పద్మశ్రీ శివాజీగణేశన్ ఆవిష్కరించారు. ఆ గ్రంథాన్ని నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారికి శ్రీ మిక్కిలినేని అంకితమిచ్చారు. శ్రీ నాగేశ్వరరావుగారు శ్రీ మిక్కిలినేనికి సూతన వస్త్రాలు బహూకరించి ఘనంగా సన్మానించారు. తదనంతర శ్రీ అక్కినేనికి సూతన వస్త్రాలు బహూకరించి సన్మానించారు.

ఈ సందర్భంలో మిక్కిలినేని ఉపన్యసిస్తూ, ఈ గ్రంథ 1954 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ తెలుగు భాషా సంస్థల ద్వారా విస్తృతంగా నాటకాల పోటీలకు సంబంధించిన గ్రంథాల పరిశీలన చేసి బహుమతిని పొందినదనీ తెలిపారు.

ఎన్నో వ్యయప్రయాసలకోర్చి వెలువరించబడిన ఈ గ్రంథాన్ని తెలుగు కళాకారులంతా చదివి, ఎత్తిచూపుతూ, ప్రోత్సాహపూర్వక సహకారం ఎలా అందించి నిధి నిలబెట్టుకోగలరో శ్రీ మిక్కిలినేని ఇచ్చిన పేటెంట్ గ్రంథమనీ, ఈ గ్రంథంలో దాదాపు 500 చిత్రాలున్నాయనీ, ఈ గ్రంథపు ప్రతి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రతి ఒక్కరూ ఆర్థిక సహాయం చేయనిదే, అందరు వారికి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నానని, అనుకున్నది అనుకున్నట్లు రచించబడ్డ ఆపరిచితమైన చూపిన పద్మశ్రీ నాగేశ్వరరావుగారికి ఈ గ్రంథం అంకితమిస్తున్నానని, గ్రంథాన్ని ఆవిష్కరించి శ్రీ నాగేశ్వరరావు గారికి అందించవలసిందని శ్రీ శివాజీగణేశన్ గారిని కోరుతూ ఉపన్యాసాన్ని ముగించారు.

శ్రీ జగ్గయ్య ప్రసంగిస్తూ : ఈ సందర్భంలో సుప్రసిద్ధ నటుడూ, పార్లమెంటు సభ్యుడూ శ్రీ కె. జగ్గయ్యగారు ఈ సభకు వచ్చి సభలో అధ్యక్షత వహించిన సందర్భం మిక్కిలినేని రాధాకృష్ణమూర్తిగారు రచించిన ఆంధ్ర నాటకరంగ చరిత్ర ఆవిష్కరణలో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు.

ఈ కృతిని స్వీకరించిన శ్రీ నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ ఇంటిలో మూత్రశంకా కృషి చేసినదనీ, అమూల్యమైన ఈ గ్రంథాన్ని తెలుగువారికి ఒక వ్యక్తికి ఎలాటి లాభాన్ని తృప్తిని పుట్టించాలి ? ఎంతటి పరిశోధనా పటిమ, దీక్ష, పట్టుదలా కావాలో అవగాహన చేసుకోగలడుతుందనీ, అదే సమయంలో శ్రీ మిక్కిలినేనిగారు అపూర్వంగా చేసారనీ ఇది వారు కళాకారులకందరికీ గర్వకారణమని అన్నారు.

"భక్తికహోవుకార్ కే"లో సందా, జితేంద్ర.

వీనస్ పిక్చర్స్‌కి రాజేష్ ఖన్నా

[illegible] కృష్ణమూర్తి బ్రహ్మాండమైన చిత్రాలు తీసిపెట్టిన ప్రముఖ్యత. ఈ సారి [illegible] జాక్ వెళ్లాడు. [illegible] ఒరిజినల్ తీయబోయే రెండు చిత్రాలుకూడా [illegible] చిత్రాలకు సంబంధించినవి. [illegible] వారి హిందీ చిత్రంలో [illegible] ధర్మేంద్రలు నటిస్తున్నారు. [illegible] సుబ్బారావు దర్శకుడు.

రివాజు

ఈ నెల 19 వ తేదీ నాడు నాహిని స్టుడియోలో పూలాపిక్చర్ కథానాయకుడుగా నటిస్తున్న హిందీ చిత్రానికి ప్రారంభోత్సవం జరిగింది. మూడు పిరా తోపాటు సంజీవ్‌కుమార్ నటిస్తున్నాడు. తమిళ చిత్రాలకు స్క్రీన్‌ప్లే అయినా సిద్ధిక్కిస్తున్న ఆర్. వెంకటరాం దీనికి కథ తయారు చేశాడు.

కొత్తగా టి పోమల్

కొత్తగా నటి కోమల్ 'పేవస్ కా మహినా' అనే చిత్రంలో జితేంద్రతో నటిస్తుంది. ఈ చిత్రంలో మహమూద్ జూనియర్ ఒక ముఖ్య పాత్ర నటిస్తున్నాడు.

స్టూడియోలో విమానాశ్రయం

శశికపూర్, రాకీ నటిస్తున్న ఒక హిందీ చిత్రంలోని ఒక సన్నివేశాన్ని చిత్రీకరించడం కోసం సినీ స్టుడియోస్‌లో ఒక చిన్న విమానాశ్రయాన్ని, దానిలో రెస్టారెంట్‌ను సృష్టించారు. ఆవిమానాశ్రయం విమానాలువెళ్లిదాన్ని విమానాలు రావడాన్ని చిత్రీకరించారు. ఈ విమానాలు అసలువిమానాలుకాదు. బుల్లిబుల్లి బొమ్మ విమానాలు.

కిషోర్ కుమార్ సాహసం

అద్భుతంగా పాటలుపాడి, హాస్యంచేసి గొప్ప పాపులర్ అయిన నటుడు కిశోర్‌కుమార్ యిప్పుడు చలనచిత్రరంగం సౌకర్యగానం చేస్తూ, యింకా రాణిస్తున్నాడు. కాని తన సాహస ప్రవృత్తిని వదలుకోలేదు. లోగడ నిర్మాతగా నటునిగా రచయితగా, సంగీత దర్శకునిగా తానేవుండి చిత్రాలు తీసిన కిశోర్ యిప్పుడు రచయిత, దర్శకుడు, నటుడు, గాయకుడు, సంగీత దర్శకుడు అవడమేగాకుండా పాట్ గ్రాఫీని కూడా నిర్వహించనున్నాడు. తానే కామిరా కూడా పట్టి యీ చిత్రంలో మరో విశేషం ఏమిటంటే అంటే అతని కుమారుడు అమిత్‌కుమార్ వాయకుడు. బెంగాలీ హిందీ చిత్రాలలో "యాడ్డింగ్ చేయగల మధుర గాయకుడైన కిశోర్ యీ చిత్రంలో కొన్ని పాటలు పాడతాడు.

ఈ చిత్రానికి ముందు "దూర్‌కాహి మరో చిత్రం కిశోర్ పూర్తిచేస్తున్నాడు.

ఈ రెండు సొంత చిత్రాలకు "బంబుమాకా తీర్ అనే యింకో చిత్రంలో తన కథానాయకునిగా కిశోర్ కనిపిస్తున్నాడు.

కిశోర్ తీసే పాటగ్రాఫీ నిర్వహించే చిత్రం పేరు "దీనాకా దీనా నాథ్ .

"పవిత్రం" వేణుగాన కచేరి

పదిహేనవ తేదీ ఆదివారం సాయంకాలం విజయవాడలో పేరులేనిదైన వేణుగాన కచేరీ జరిగింది. యువకుడు, అంతర్జాతీయ ప్రఖ్యాతిగాంచినవాడు శ్రీ ప్రపంచం సీతారాం మూడు గంటలసేపు వేణుగాన కచేరీ చేసి, శ్రోతలను ముగ్ధులను చేశారు. శ్రీ కనకదుర్గా కళాసమితివారు ఏర్పాటు చేసిన యీ సంవత్సరి కార్యక్రమంలో హాయులీనం శ్రీ కోటయ్య, ప్రకాశరావు, మృదంగం శ్రీ రామనాథ్ రావు వన్—పీరిరువురు వేణుగానానికి యితోధికంగా దోహదించి కచేరిని రక్తికట్టించారు. ముప్పైన ఎళ్ల ప్రాయమైనా రాని యువకుడు శ్రీ ప్రపంచం, శ్రీనివాసాచార్ మనుమడు, కృష్ణమూర్తిగారి కుమారుడు. శ్రీ టి. ఆర్. మహాలింగంద్ద తుత్రాషు చేసి, వేణుగాన మాధుర్యాన్ని శ్రోతలకు అందించటంలో సిద్ధహస్తుడైన సీతారాం 1950 నుంచే కచేరీలు చేయటం ప్రారంభించారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం సంగీతపట్టభద్రుడైన యీ యువకుడు 1957 లోని అఖిల భారతస్థాయి 'వివిధ్రవీణ అవార్డును చూరగొన్నవాడు.

భారతీయ బృందంలో రష్యా, మంగోలియా, పోలండ్, జర్మనీ మున్నగు విదేశాలను కూడా పర్యటించిన ప్రపంచం సీతారాం సంగీత ప్రపంచంలోని సలుపురు పెద్దల ఆశీర్వచనాలను ప్రశంసలను పొందినవాడని తెలుస్తోంది.

ఆదివారంనాటి కచేరీలో సంగీత పరిజ్ఞానం వున్నవారు తలూపుతూ తొడంపై తాళం వేసుకుంటూ వేణుగాన మాధుర్యాన్ని గ్రోలుతూ మధ్య మధ్య హర్షధ్వానాలు చేస్తూవుంటే, రాగపరిజ్ఞానంలేని సభికులు కూడా చెవియొగ్గి వినారు. శాస్త్రీయ దృష్టంలో వెంకట్టి మూడగల శ్రోతలూ, కమ్మగా వుంటే వినడం లేకపోతే వెళ్లిపోవడం చేసేవిల్లలు పెద్దలూ వున్న సభయావత్తును మూడు గంటలసేపు ఆకట్టుకున్న ప్రపంచానికి ఉజ్వల భవిష్యత్తు వున్నదనుకోడంలో సందేహం లేదు.

—వీ రా జీ

"పెళ్లిసంబంధం"లో కృష్ణ, నాజీశ్రీ

జేమ్స్‌బాండ్ కి గుడ్ బై

ఫిల్మ్ కొరకే జేమ్స్‌బాండ్‌గా పరిచయం కడం బాండ్ ప్రియులకు విషాదం కలిగించింది. ఇటలీ స్థానంలో ఒక ఆస్ట్రేలియన్ నటుని ప్రేమకుని పెట్టారు. అతను అదిరిపడు నటుడుకాదు. కార్లు తాటవిలే అనే కార్లు అమ్మే వ్యాపారిని కార్లు ఒక సినిమాలో అప్ పార్ మేడ సేవ్ పర్పస్ నటించేశారు. అది చూశాక, బాగానే వే నటుడు సినిమాలనుంచి విరమించుకుంటున్నాను అని ప్రకటించాడు. కార్లమ్ముకోడమే బాగుంది అన్నాడు.

కలం స్నేహం కోరేవారికీ, కొత్త రచనలు రాసేవారికీ నమస్కారాలు అనవలసిందే!

[illegible] చదవండి. [illegible] లాభం పొందుతారు. [illegible] 30 పైసలు. [illegible] ఎస్. బ్రహ్మ, [illegible] పోస్టు బాక్సు, 16-3-10, [illegible] వ్రాయండి.

నిరోధ్

కుటుంబ నియంత్రణకు సులభం చేస్తుంది

నిరోధ్ వాడటం గర్భనిరోధానికి పనికొస్తుంది అనే రజ్జు తొడుగు. ప్రపంచమంతటా పురుషులు దీనిని వాడుతున్నారు. దేశ వ్యాప్తంగా ఇప్పుడిది లభిస్తున్నది. ఎగిరే కుటుంబ నియంత్రణ సాధనంగా నిరోధ్ సులభమైన పద్ధతి. నిరోధ్‌ను వాడటం మూలంగా గర్భధారణ అరుగదు. కాబట్టి మీకుటుంబాన్ని పరిమితం చేసుకోగలరు. నిరోధ్ ఆరోగ్యానికి హానికరం కాదు. నిరోధ్ శ్రేష్ఠమైన రబ్బరు. రోగాలరాకుండా చేయబడింది. 10 పైసలకు 3 లభిస్తాయి. ప్రభుత్వ సప్లిదీవ్వారా దీని ధర తక్కువ. కిరాణా కొట్టు, గ్రోసరీలు, కెమిస్టులు, మందుల షాపులు, జనరల్ మర్చెంట్సు నిరోధ్ కొట్టు మొదలగు చోట్ల నిరోధ్‌ను అమ్ముతున్నారు. పురుషులారా! జన్మను నిరోధించే శక్తి మీ చేతుల్లో వుంది. నిరోధ్ వాడండి.

davp 69/494

శరీరకోమలత్వానికి లావణ్యానికి

ప్రెసిడెంట్

టాల్‌కమ్ పౌడర్‌నే సర్వదా వాడండి

పద్మశ్రీ రేలంగికి ఘనసన్మానం

[illegible] స్పెషియాల్టీ, శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారు, 25 వ తేదీన తాడేపల్లిగూడెంలో [illegible] సందర్భంలో పట్టణపౌరులు, ప్రముఖ పత్రిక సంస్థలలో కూడిన ఆహ్వాన సంఘం వారు, సన్మానము జరిపారు. వారి సన్మాన సభలో, శ్రీ రేలంగి హాస్యనటన అద్వితీయమైనదియు, భారత ప్రభుత్వము వారు యిచ్చిన పద్మశ్రీ బిరుదు ప్రదానం, సమయోచితమైనదియు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వము కూడ ఆయనను ఆస్థాన విదూషకుడుగా గౌరవించారు,

హాస్యనటచక్రవర్తి శ్రీ వెంకట్రామయ్యగారు జీవితకాలపు కష్టపులను కలిసిన ఉదారుడు, స్థానిక మిల్లర్స్ ఎసోసియేషన్, మరియు పత్రిక సంఘం వారు సన్మాన, అభినందన పత్రములలో పేర్కొన్నారు.

సన్మాన సభకు, సినీనటి శ్రీమతి జమున అధ్యక్షత చేసింది. ఆమె తొలి [illegible] శ్రీ వెంకట్రామయ్య అంటే ప్రజల [illegible] ఆదిమానాన్ని గత 25 సంవత్సరాల నుండి [illegible] కొనియాడారు. ఆయన [illegible] మహానటుడు [illegible] రామయ్య అధ్యక్షతన మహిళా [illegible] పద్మశ్రీ రేలంగి, పద్మశ్రీ తాడేపల్లిగూడెం [illegible] పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య, 2వ తేదీన తాడేపల్లిగూడెంలో [illegible] సందర్భంలో పట్టణవాసులు, ప్రముఖ పత్రిక సంస్థలలో కూడిన ఆహ్వాన సంఘం వారు, సన్మానము జరిపారు. వారి సన్మాన సభలో, శ్రీ రేలంగి హాస్యనటన అద్వితీయమైనదియు, భారత ప్రభుత్వము వారు యిచ్చిన పద్మశ్రీ బిరుదు ప్రదానం, సమయోచితమైనదియు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వము కూడ ఆయనను ఆస్థాన విదూషకుడుగా గౌరవించారు,

శ్రీ వెంకట్రామయ్య తమకు యిష్టులైన సన్మానానికి కృతజ్ఞులు తెలిపారు. అప్పిసంఘం వారిని అభినందించారు. పద్మశ్రీ ఘంటసాల కలకత్తా నుండి సకాలంలో వచ్చటికి రాలేక పోయినందుకు మన్నించమని అభిమానులను కోరారు.

నా ఆశయం - విజ్ఞానం అభివృద్ధి అని తన థియేటర్ నిర్మాణానికుముందు ప్రైవేటు కాలేజీ యిచ్చు ప్రారంభం కాలేదనీ విద్యార్థుల అభిమానాలనుబట్టి తన లోపాలను సవరించుకోవలసినదిగా శ్రీ వెంకట్రామయ్య అన్నారు. తాను అనుస్థానం, టపిక్, తాడేపల్లిగూడెంగా ఏర్పాటు చేసుకున్నట్లుగా త్వరలో యిచట ఒక మహిళా కళాశాల కూడా ప్రారంభం కానున్నట్లున్నది. ఆయన జీవితం ప్రజల కష్ట సుఖాలకు అంకితం చేయు నిర్ణయించుకున్నా దానికి ప్రజాసహకారం కూడా కావలని అభ్యర్థించారు.

ఆయన తన పూర్వ నటనా చరిత్రను ఎరుక పరచుచూ, లాసు, యువతి కళాఖండాలు, నవోపనిషత్ సమక్షంలో గౌరవము పొందుట పద్మశ్రీ రేలంగి కాదనియు, పద్మశ్రీ తాడేపల్లిగూడెం అనియూ చెప్పారు.

శ్రీ వెంకట్రామయ్య తమకు యిచ్చబడిన సన్మానానికి కృతజ్ఞులు తెలిపారు. అప్పిసంఘం వారిని అభినందించారు. పద్మశ్రీ ఘంటసాల కలకత్తా నుండి సకాలంలో వచ్చటికి రాలేక పోయినందుకు మన్నించమని అభిమానులను కోరారు.

నా ఆశయం - విజ్ఞానం అభివృద్ధి అని తన థియేటర్ నిర్మాణానికుముందు ప్రైవేటు కాలేజీ యిచ్చు ప్రారంభం కాలేదనీ విద్యార్థుల అభిమానాలనుబట్టి తన లోపాలను సవరించుకోవలసినదిగా శ్రీ వెంకట్రామయ్య అన్నారు. తాను అనుస్థానం, టపిక్, తాడేపల్లిగూడెంగా ఏర్పాటు చేసుకున్నట్లుగా త్వరలో యిచట ఒక మహిళా కళాశాల కూడా ప్రారంభం కానున్నట్లున్నది. ఆయన జీవితం ప్రజల కష్ట సుఖాలకు అంకితం చేయు నిర్ణయించుకున్నా దానికి ప్రజాసహకారం కూడా కావలని అభ్యర్థించారు.

ఆయన తన పూర్వ నటనా చరిత్రను ఎరుక పరచుచూ, లాసు, యువతి కళాఖండాలు, నవోపనిషత్ సమక్షంలో గౌరవము పొందుట పద్మశ్రీ రేలంగి కాదనియు, పద్మశ్రీ తాడేపల్లిగూడెం అనియూ చెప్పారు.

బిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ చేగొండి రామ జోగయ్య, మునిసిపల్ చైర్మన్ శ్రీ యార్లగడ్డ అంబయ్యగారు, శ్రీ ఓ. ఆర్. గోయంకా, శ్రీ ముద్దం నల్యనారాయణ, రైస్ మిల్లర్స్, యువత పట్టణ ప్రముఖులు, పోలీసు, రెవిన్యూ అధికారులు సమక్షంలో సన్మానము జరిగినది. రైల్వే స్టేషన్ దగ్గరి, ఒక పెద్ద ఊరేగింపుగా, 100 జతల ఎడ్లచే అమర్చిన ఒక తేరులో శ్రీ వెంకట్రామయ్యను సన్మాన సభ వారు సభాస్థలికి తీసుకువచ్చిరి. శ్రీ సి. హెచ్. సుందర శ్యామేశ్వరరావు వందన సమర్పణ చేసిరి. (వ్య. వి)

మద్రాసులో జిన్ లాండ్స్‌లో మాతృదేవత శతదినోత్సవం సందర్భంలో తీసిన ఫోటో : చిత్రంలో శ్రీయుతులు కామరాజ (పూర్ణాపిక్చర్స్) ఎస్ జి రామచంద్రన్ శ్రీమతి సావిత్రి శ్రీ ఎన్ టి రామారావు. లను చూడవచ్చును.

చలం సమర్పించు "మట్టిలో మాణిక్యం"

విశాలాంధ్రలో విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న 'సంబరాల రాంబాబు' చిత్రానంతరం, శ్రీ రమణచిత్రావారు తాము తీయబోయే సంచలనాత్మక చిత్రానికి 'మట్టిలో మాణిక్యం' అని పేరు పెట్టారు. షూటింగు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

హిమ్మత్

భారత యింటర్నేషనల్ వారి హిమ్మత్ చిత్రంలో జితేంద్రా, ముంతాజ్, ప్రేమ్ చోప్రాలు నటిస్తున్నారు. దర్శకుడు పి. మల్లికార్జునరావు.



"యాద్ గార్"లో నూతన, మనోజ్ కుమార్

ప్రీతమ్

ప్రొడ్యూసర్ డైరెక్టరు భప్పీసోనీ తీస్తున్న చిత్రం 'ప్రీతమ్'కి యిటీలం ప్రధానమైన పాట్లన్నీ పూర్తి అయినాయి. ఈ చిత్రానికి సంగీత దర్శకులు శంకర్ జైకిషన్. నాయకుడు మనోజ్‌కుమార్ , నాయిక జీనాతాండ్ కార్నర్.

యాద్ గార్

[illegible] చిత్రం కథకుడు [illegible] ప్రముఖ నాటకకర్త [illegible], కథనాలకుడుగా [illegible] ఈస్ట్‌మన్‌కలర్ హిందీచిత్రం 'యాద్ గార్'. నూతన్, ప్రాణ్, ప్రేమ్‌చోప్రా, బిందు, కామెడీకింగ్. [illegible] జానీలీవర్ కూడా పాల్గొన్న ఈ చిత్రం దర్శకుడు, నిర్మాత ఎస్. రామ్ ముఖర్జీ, సంగీతం : కల్యాణ్‌జీ ఆనంద్‌జీ. పాటలు ఇందీవర్, వర్మ మల్నిక్.

నేను నిక్కంటే నిలంగా ఉంటాను

ఎందుకంటే నేను ఓవల్‌టీన్ తాగుతాను



పుష్టిదాయకమైన ఓవల్‌టీన్ ! ప్రపంచమంతటా పండి ఆరోగ్యము, శక్తి, సత్తువకు మూలమని పేరు పొందిన ఓవల్‌టీన్‌లో విటమిన్ పుష్టిని ఇచ్చునట్లు ముఖ్య విటమిన్లు, ప్రోటీన్ శక్తిని ఇచ్చునట్లు పాలు మరియు పాస్ఫాటిడేట్ కార్బోహైడ్రేట్ సత్తువకై మాల్టు మరియు కోకోపౌడర్ సమృద్ధిగా ఉన్నాయి. రెండు లేక ఎక్కువ రంగాలు ఓవల్‌టీన్ అన్ని కప్పు పాలంగానూ, లేక పాలు మరియు నీళ్ళలోగానీ కలిపి త్రాగండి. ఓవల్‌టీన్ పాలు తునిపి వాసి చేసి, దాని పోషణ విలువను వృద్ధిచేస్తుంది. దరదర పెరిగే పిల్లలకు ఎంతో శ్రేష్ఠమైనది ఓవల్‌టీన్ ! కష్టపడి పని చేసే మీకు మధ్యమధ్య త్రాగుటకు వరము వంటిది. దినము గడిచిన తరువాత ఓవల్‌టీన్‌తో అలసట పరార్ ! నాన్ స్టిక్ పద్ధతిలో వండుకొన కముందు చేదిగా ఒక కప్పు ఓవల్‌టీన్ త్రాగి చూడండి.

ఓవల్‌టీన్ ఓవల్‌టీన్ ఓవల్‌టీన్

ఆరోగ్యము శక్తి సత్తువపొందినంతోషంతంతి

వీ. వాండర్, లండన్, వారి అనుమతితో ఇండియాలో తయారుచేయు వారు ఆగర్‌వర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పోర్ట్ పేర్కొన్నారు: వాల్టాస్ లిమిటెడ్

ASF/JI/61 TEL

అదేగా తల్లిదండ్రులకు చేతనయినది. ఆడిన బిడ్డల భవిష్యత్తు నుగురించి కలలు కనుచూ... భగవంతుణ్ణి ఉన్నాడు.

మిత్రా ప్రొడక్షన్స్

మల్లెపెళ్లి

దర్శకత్వం: C. S. రావు

నేడే చూడండి!

మనం ఉయ్యాల తొట్టిలోవుండగానే జీవితంలో రాబోయే కష్టాలన్నిటికి కలిసి ఒకేసారి ఏడ్చేశాం... యింకా ఎందుకేడుస్తారు... నవ్వండి... బాగా నవ్వండి

నటరత్న శ్రీ యన్.టి.ఆర్ తో

సంబరాల రాంబాబు

అక్షరాలు: శ్రీశ్రీ, సి.నారాయణరెడ్డి, ఆత్రేయ, మహదేవన్

నిర్మాత: మీనాక్షి

దర్శకత్వం: కె. విశ్వనాథ్

ఆకాశవాణి

శనివారం, ఫిబ్రవరి 28

హైదరాబాదు-ఎ

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 చిత్రగీతి 7.30 గానమధురి 7.45 సంకీర్తనం 8.30 విశ్వమానవకి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వచనాలు 1.40 చిత్రగీతి 2.00 గీతం పోతం పిలలు 2.30 జాతీయదినం

సా. 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 వెలుగుబాట 7.30 చిత్రగీతి 7.45 విజయం 8.00 వచనాలు 9.15 సమస్యా పూరణం 9.30 ఆ. వా. సం. కార్యక్రమము 11.05 జనగణమన.

హైదరాబాద్-బి

ఉ. 6.30 వందేమాతరం 6.45 ప్రతి కలు సంగీత 7.00 భక్తిగీత

సా. 2.00 చిత్రలహరి 2.20 సుమధుర సంగీత 2.55 ఎరామసంగీతం

రా. 8.00 కె. ఎస్. టి 8.25 కె. ఎస్. టి 9.00 చిత్రలహరి 10.00 కె. ఎస్. టి 10.30 జనగణమన.

విజయవాడ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సంగీతకచేరి 7.15 కోలాటగీతం 7.30 పాటలు 8.30 ఎస్. సూర్యారావు

సా. 1.00 హైదరాబాద్ వార్త 1.40 పాడి పంటలు

సా. 5.30 ఎస్. సూర్యారావు 6.15 సంప్రదాయ సంగీతం 6.25 వ్యవసాయదారులకు 6.30 కన్నడ 7.15 సంగీతం 7.45 వార్తలు 8.00 ప్రజల జీవనం 8.05 ప్రతిభ 9.15 సమస్యా పూరణం 9.30 ఆ. వా. సం. కార్యక్రమము 11.05 జనగణమన.

మద్రాసు

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత పుష్పం 7.30 ఇండియా సైడ్ టాక్ 8.00 ఎస్. వేణు వేణువు 9.00 సెల్లిస్టా 9.15 ఇ. రామచంద్రన్ వెర్సెస్ యూత్ 9.45 ఇండియా సైడ్ టాక్ 10.15 వాద్యసంగీతం 10.30 మధుర గీతం

సా. 12.00 ఇ. రామచంద్రన్ వెర్సెస్ యూత్ 12.30 వేణువు 1.00 పి. సమస్య 1.30 చిత్రగానం 1.40 వాద్యగానం

సా. 5.00 వేణువు 5.30 సంగీతపాటం 5.45 పిల్లలకు 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.00 వాద్యసంగీతం 8.45 పిల్లలకు 9.15 వాద్యసంగీతం 9.30 ఆ. వా. సం. కార్యక్రమము 11.00 జనగణమన.

నేడే మ్యాట్నీతో ప్రారంభం

కాకినాడ: విజయటాకీస్‌లో

విజయవాడలో విజయఢంకా మ్రోగించిన ఉత్తమ సాంఘిక చిత్రం

కన్నకూతురు

దర్శకత్వం: యోగానంది.

ధారావాహిక పుస్తకాలు ప్రత్యేక ఆకర్షణ

అన్నపూర్ణ పిక్చర్స్

శ్రీకాకుళం జిల్లా కిసాన్ సమ్మేళన్ ఆధ్వర్యాన

రంగా రైతుయాత్రా స్పెషల్



అన్ని సౌకర్యంతో పూర్తి రిజర్వుడు. బదరీ, కాశ్మీరులతో సంపూర్ణ ఉత్తరదేశయాత్ర తి 9-3-70న ఆవకాశమ్మండి బయలుదేరును. 10 దినములు —1000రూపాయలు. ఉదయం కాఫీ, ఫలహారం, రెండు పూటల భోజనంతో టిక్కట్టు 450/—రూపాయలు అడ్వాన్సు 100/—రూపాయలు. వెంటనే టికెట్లు రిజర్వుచేసుకొనప్రార్థన. వివరములకు:

గౌరవాధ్యక్షులు: శ్రీగౌతు లచ్చన్న, M.L.A., సోంపేట, ఫోన్ 41

అధ్యక్షులు: సీమ్మా జగన్నాథం M.L.A., న్యాయవాది, శ్రీకాకుళం, ఫోన్: 241.

ఆర్గనైజర్లు: ఎస్. వీరాచారి, వి. రత్నాచారి, కొత్తపేట, గుంటూరు.

అతిత్వరలో! సుందర్‌లాల్ నహతా సమర్పించు బిజియల్ క్రియేషన్స్

ఈ దశాబ్దంలో ఇంత శృంగార సంగీత చిత్రం చూసి వుండరు! సిల్వర్ జుబిలీ చిత్రం!

జిగిదోస్త్

ఈస్ట్‌మన్ కలర్

జితేంద్ర, ముంతాజ్, కోమల్, జితేంద్ర, K.N. సింగ్, ఆగా, జగదీప్, అనుపమ్, రూపారాయ్

నిర్మాతలు: సుందర్‌లాల్ నహతా, డూండీ

భాయ్ దేశ్‌ముఖ్

రవి నగాయిచ్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

ఈస్ట్ ఇండియా లేజ్

MOULIS

నేడే మ్యాట్నీతో ప్రారంభం

విజయవాడ కొత్తమహిళ

విశాఖపట్నం శ్రీ సరస్వతి

రాజ్‌ఖోస్లా సమర్పణ

దోస్త్

ఈస్ట్‌మన్ కలర్

అజేయ్ ఖన్నా, ముంతాజ్, ప్రేమ్ చోప్రా, బలరాజ్ సహానీ, కామినీ కౌశల్, మెహమూద్, I.R.

నిర్మాత-దర్శకుడు: రాజ్‌ఖోస్లా

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

శ్రీవెంకటరమణ పిక్చర్స్

యస్. భావనారాయణ సమర్పణ

మహాలక్ష్మీ మూవీస్

మానాన్న నిర్దోషి

నిర్మాత: యస్.వి.యన్.రావు

దర్శకత్వం: కె. విశ్వనందనరావు

పూర్ణాంతిజ్

సంయుక్త 7 మహాకేంద్రాలలో

విజయవాడ ... దుర్గామహాల్లో (పేటమట)

మార్చి 5 ఉదయం ఆటతో ప్రారంభం!

పద్మనాభం సమర్పించు

రేఖా, మురళీ ప్రొడక్షన్స్ వారి

కథానాయిక మొల్ల



దర్శకత్వం: బి. పద్మనాభం

నిర్మాత: బి. పురుషోత్తం. సంగీతం: కోదండపాణి.

ఫొటోగ్రఫీ: జె. సత్యనారాయణ. ఆర్ట్: అనంతరామ్

లక్ష్మీ ఫిలిమ్స్ విడుదల